# అధికారులు అప్రమత్తంగా ఉండాలి: ఆదోని సబ్ కలెక్టర్

**ఆదోని సెప్టెంబర్ 12 ప్రభాతవార్త :**
ఆదోని డివిజన్ పరిధిలో కొనసాగుతున్న వరుస వర్షాల దృష్ట్యా ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సంబంధిత విభాగాల అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదోని సబ్ కలెక్టర్ శ్రీ మౌర్య భరద్వాజ్ ఆదేశించారు. శుక్రవారం ఆదోని పట్టణంలో లోతట్టు ప్రాంతాలను మరియు రాముజుల చెరువు ప్రాంతాలను అధికారులతో కలసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా రెవెన్యూ, ఇరిగేషన్, మునిసిపల్ అధికారులతో టెలికాన్ఫరెన్స్ తో మాట్లాడుతూ... ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణను కట్టుదిట్టంగా చూసుకోవడమే కాకుండా అవసరమైన చోట్ల తక్షణ సహాయ చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. ప్రతి మండల కేంద్రంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి, ప్రజలకు సమాచారం చేరే విధంగా నిరంతరం మానిటరింగ్ చేయాలని, లోతట్టు ప్రాంతాలు, నదీతీర ప్రాంతాల ప్రజలకు ముందస్తు హెచ్చరికలు జారీ చేయడానికి టామ్ టామ్ ద్వారా దండోరా వేయించి అప్రమత్తం చేయాలన్నారు. పునరావాస కేంద్రాలను ముందస్తుగానే సిద్ధం చేసి, అవసరం వచ్చినపుడు ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రెవెన్యూ, ఇరిగేషన్, పోలీస్, పంచాయతీరాజ్, విద్యుత్ శాఖల అధికారుల సమన్వయం అత్యవసరమని, ప్రజలకు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండాలని సూచించారు. వాగులు, వంకలు పొంగిపొర్లే పరిస్థితుల్లో వాహన రాకపోకలు నిలిపివేసి, ప్రజలను సురక్షితమైన ప్రత్యామ్నాయ రహదారులపైకి మళ్లించాలని తెలిపారు. విద్యుత్ ప్రమాదాలు నివారించేందుకు విద్యుత్ శాఖ అధికారులు ఫీల్డ్‌లో అప్రమత్తంగా ఉండాలని, లోపాలను వెంటనే పరిష్కరించాల్సిందిగా సూచించారు. ప్రజల రక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని ఎటువంటి అజాగ్రత్త వహించకుండా.



అధికారులు క్షణక్షణం పరిస్థితిని సమీక్షిస్తూ, ప్రజలకు అందుబాటులో ఉండాలని. వర్షాలు తగ్గుముఖం అయ్యేంతవరకు ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలియజేశారు

కర్నూలు | నంద్యాల వార్త

13 సెప్టెంబర్ 2025 శనివారం పేజీలు 4

# హంద్రీకి జీడీపీ నీరు విడుదల

- 4,5,గేట్లు ఎత్తి 2000క్యూసెక్కుల నీరు విడుదల
- ఎగువ ప్రాంతాల్లో వర్షాల కారణంగా జీడీపీలో నీరు చేరిక..
- ప్రాజెక్టు ఇన్ ఫ్లో 15000 క్యూసెక్కులు

**గోనెగ oడ్ల,సెప్టెంబరు,12, ప్రభాతవార్త :**
గత రెండుమూడు రోజులుగా ఎడతెరప లేకుండా కురుస్తున్న వర్షాల కారాణంగా గాజులదిన్నె ప్రాజెక్టు కు భారీగా వరద నీరు వచ్చి చేరుతుంది.ప్రాజెక్టులో ప్రస్తుతం 3.93 టీఎంసీల వరద నీరు చేరింది.ప్రస్తుతం ప్రాజెక్టు నీటి నిలువ సామర్థ్యం 4.5 టీఎంసీల కవడంతో శుక్రవారం రాత్రి 7.10 లకు జీడీపీ ఇరిగేషన్ డీఈ సుబ్బ రాయుడు,ఏఈ మహమ్మద్ ఆలీ 4,5, గేట్లును ఎత్తి 2000 క్యూసెక్కుల నీటిని దిగువ హంద్రీ నదికి విడుదల చేశారు.ప్రాజెక్టులోకి ఇన్‌ఫ్లో రాత్రి వరకు ఎగువ ప్రాంతాల నుంచి 15 వేల క్యూసెక్కుల కొనసాగుతుంది.నీటి మట్టాన్ని బట్టి ఉన్నాతిధికారుల ఆదేశాల మేరకు శనివారం ఉదయం మరింత నీటి విడుదల జరుగుతున్నారు. ప్రాజెక్టు ఎగువ ప్రాంతమైన పత్తికొండ, మద్దికెర, తుగ్గలి, ఆస్పరి, దేవనకొండ ప్రాంతాలలో వర్షాలు కురియడంతో వరద నీరు వచ్చి జీడీపీని చేరింది.అంతకు ముందు ఇరిగేషన్ డీఈ సుబ్బం -ాయుడు,తహశీల్దార్ రాజేశ్వరి,సీఐ విజయభాస్కర్,జీడీపీ ఏఈ మహమ్మద్ ఆలీ,ఉగ్రనరసింహులు గంగమ్మకు పూజ చేసి 4,5 గేట్లు ఎత్తి నీటి విడుదల చేశారు.అంతకు ముందు గోనెగండ్ల నుంచి కర్నూలు వరకు హంద్రీ పరివాహక గ్రామాల్లోని రైతులను,ప్రజలను అదికారులు అప్రమత్తం చేశారు.



# ప్రాణాలకు.. ఖరీదు..!

- ప్రైవేటు వైద్యంలో తీవ్ర నిర్లక్ష్యం
- శక్తి నర్సింగ్ హోం లో దా(రుణం)..!
- బేరసారాలతో సరిపెట్టుకుంటున్నారా..?
- తూతూ మంత్రంగా విచారణలు
- నోటీసులతో సరిపెడుతున్నారా..?

"ఆస్పత్రికి వెళితే క్షేమంగా ఇంటికి తిరిగొస్తారన్న గ్యారెంటీ లేదు.. వైద్యం కోసం రూ. లక్షలు ఖర్చు చేస్తున్నా.. భరోసా ఇచ్చేవారు లేరు. ఎమ్మిగనూరులో ప్రైవేటు వైద్యం పూర్తిస్థాయి వ్యాపారంగా మారింది. డబ్బులు దండుకోవడం తప్ప.. ప్రాణాలు కాపాడటంపై ఏమాత్రం శ్రద్ధ పెట్టడం లేదు. ఇటీవల జరిగిన ఘటనలు వైద్యంలో నిర్లక్ష్యాన్ని కళ్లకు కడుతోంది. బాధితులు ఆందోళనకు దిగితే.. బేరసారాలకు దిగుతున్నారు. విచారించి చర్యలు తీసుకోవాల్సిన వైద్య, ఆరోగ్య శాఖాధికారులు తమవంతుగా సహకరిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఫలితంగా ప్రాణాలకు విలువ లేకుండా పోతుందని భాదితులు వాపోతున్నారు. ఇంత జరుగుతున్నా జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు మాత్రం కన్నెత్తి చూడటం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నూతనంగా భాద్యతలు చేపట్టిన కలెక్టర్ గారే స్పందించి పూర్తి స్థాయిలో విచారణ జరిపి చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని ప్రజా, విద్యార్థి సంఘాల నాయకులు కోరుతున్నారు."

**కర్నూలు సెప్టెంబర్ 12, ప్రభాతవార్త ప్రతినిధి :**
ప్రైవేటు ఆస్పత్రులు ప్రాణాలను బలితీసుకుంటున్నా.. జిల్లా ఉన్నతాధికారులు పట్టించుకోవడం లేదు. వైద్య, ఆరోగ్యశాఖ అధికారుల తీరూ ఇలానే ఉంది. వివాదాస్పదన ఘటన జరిగినప్పుడు ఆస్పత్రుల వద్ద కొందరు గద్దల్లా వాలిపోతున్నారు. ఆ సమయంలో మీడియా ముందు ఎవరినీ వదలం.. కఠిన చర్యలు తీసుకుంటాం అని బీరాలు పలుకుతారు. ఆ తరువాత బేరాలకు లొంగుతున్నారనే విమర్శలు ఉన్నాయి. షోకాజ్ నోటీసులకు పరిమితమోతున్నారు. రెండు, మూడు రోజుల తర్వాత ఎవరైనా అడిగితే.. షోకాజ్ నోటీసుకు సమాధానమిచ్చారు.. సమగ్ర విచారణ జరుపుతాం అని అంటారు. ఇంకాస్త గట్టిగా అడిగితే.. పై స్థాయి అధికారులకు నివేదిక పంపాము..మా చేతుల్లో ఏమి లేదు అంటూ చేతులు ఎత్తేస్తారు. ఆ నివేదికలు ఏమోతాయో, చర్యలు ఎందుకు తీసుకోరో ఎవరికీ అర్థం కాదు.. కానీ లోపాయికారీగా ఏవో ఒప్పందాలు జరిగే ఉంటాయని, భారీగా డబ్బులు చేతులు మారాయనే ఆరోపణలు వస్తున్నాయి. చాలా కేసులో డాక్టర్లకు క్లీన్ చిట్ ఇస్తుంటారు. అలాంటప్పుడు మరణం ఎందుకు సంభవించింది అన్న ప్రశ్నకు సమాధానం ఉండదు. ఏదో చెప్పి దాటవేస్తున్నారని ప్రజా, విద్యార్థి సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు. మామూలుగా తీసుకుంటున్న అధికారులు..! ప్రైవేటు ఆస్పత్రులలో చికిత్స పొందడం సామాన్యులకు భారంగా మారిపోయింది. చిన్న, పెద్ద రోగం అనే తేడాలేదు. ఆస్పత్రికి వెళితేచాలు స్కానింగ్లు, చికిత్సలు పేర్లతో బాధితులను పిండుతున్నారు. అయినవారి ప్రాణాలను కాపాడుకునేందుకు పేద, మధ్యతరగతివారు ఆస్తులను అమ్ముకుంటారు. దొరికిన చోటల్లా అప్పులు చేస్తారు. అస్పత్రులు అడిగినంత డబ్బు కడుతున్నారు. కొందరు బతికి బయట పడినా, అప్పుల నుండి కోలుకోవడం కష్టమోతోంది. మరికొందరు ఎంత ఖర్చు చేసినా.. వైద్యుల నిర్లక్ష్యానికి ప్రాణాలు కోల్పోతున్నారు. బాధిత కుటుంబాలు మనిషిని, ఆస్తులను పోగొట్టుకుంటున్న సంబంధిత అధికారులు మాత్రం (మామూలు) గా తీసుకుంటున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. శక్తి నర్సింగ్ హోం లో దా(రుణం)..! మంత్రాలయం మండలం సూగూరు గ్రామానికి చెందిన







కురవ లింగమ్మ అనే గర్భిణీ ప్రసవం కోసం బుధవారం ఎమ్మిగనూరు లోని శక్తి నర్సింగ్ హోం కు వచ్చారు. అక్కడి వైద్యులు ఉదయం నుండి చికిత్స అందిస్తూ గురువారం ప్రసవం కొరకు సిజేరియన్ చేసేందుకు సిద్ధం చేశారు. ముందుగా గర్భిణీకు మత్తు ఇంజక్షన్ ఇచ్చిన కొద్దీ నిమిషాల తరువాత గర్భిణీ పరిస్థితి విషమించిందని కుటుంబ సభ్యులకు తెలపడంతో హుటాహుటిన ఆదోనిలోని ఓ ప్రవేట్ ఆసుపత్రికి తరలించారు. ఈ గర్భిణీ వెంట వైద్యుడి తనయుడు కూడ వెంట వెళ్లినట్లు సమాచారం. అయితే అక్కడ చికిత్స పొందుతూ గర్భిణీ, శిశువు ఇద్దరు మృతి చెందడంతో ఒక్కసారిగా కుటుంబ సభ్యులు వైద్యుల తిరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వైద్యుల నిర్లక్ష్యంతోనే గర్భిణీ కురువ లింగమ్మ మృతి చెందిందని కుటుంబ సభ్యులు ఆరోపిస్తూ ఆసుపత్రి ముందు ఆందోళన చేపట్టి తమకు న్యాయం చేయాలని ఆందోళనకు దిగారు. అయితే గర్భిణీ మృతికి ఆసుపత్రి యాజమాన్యం రూ. లక్షల్లో ధర కట్టి చేతులు దులుపుకున్నట్లు సమాచారం. అంతేకాకుండా గత కొన్ని నెలల క్రితం ఇదే నర్సింగ్ హోం లో ఇలాంటి సంఘటన జరిగితే గుట్టు చప్పుడుగా బేరసారాలు చేసి..విషయం బయటకు పొక్కనీయకుండా చేసుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఇందుకు అధికారుల...

• వివరాలు 2లో

## నూతన కలెక్టర్ డా.సిరి కి స్వాగతం

: కలెక్టర్ ను కలిసిన పలువురు అధికారులు









**కర్నూలు, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త :**
కర్నూలు జిల్లా నూతన కలెక్టర్ కు అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. కర్నూలు జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టేందుకు ఆమె శుక్రవారం కర్నూలు కు చేరుకున్నారు. ఎయిర్పోర్టులో కర్నూలు, పత్తికొండ ఆర్డీవోలు ఆమెకు పుష్పగుచ్చాలు ఇచ్చి స్వాగతం పలికారు. ప్రభుత్వ గెస్ట్ హౌస్ కు చేరుకున్న కలెక్టర్ ను జాయింట్ కలెక్టర్ డా. నవ్య, డిఆర్ఓ వెంకట నారాయణమ్మతో పాటు పలువురు అధికారులు కలిశారు. స్వాగతం పలికారు.

## సేవలు ప్రశంసనీయం

రాష్ట్ర మంత్రి టీజీ భరత్‌కలెక్టర్ రంజిత్ బాషా వీడ్కోలు కార్యక్రమం






**కర్నూలు, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త :**
జిల్లా అభివృద్ధి, ప్రజల సంక్షేమం, ప్రభుత్వ పథకాల సమర్థవంతమైన అమలులో జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా సేవలు ప్రశంసనీయం అని రాష్ట్ర పరిశ్రమలు వాణిజ్యం ఫుడ్ ప్రాసెసింగ్ శాఖా మంత్రి టీజీ భరత్ గారు తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో బదిలీ పై వెళుతున్న జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా గారికి ఆత్మీయ వీడ్కోలు మరియు సన్మాన కార్యక్రమాన్ని జిల్లా అధికారులు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ లేట్ నైట్ వరకు పని చేస్తారని, తాను అర్ధరాత్రి ఏ సమయానికి పరిశ్రమలకి సంబంధించి భూ విషయాల పైన, నివేదికల పైన ఫోన్ చేసినప్పటికీ బాగా స్పందించే వారని తెలిపారు.. సొంత జిల్లాలో సేవ చేసే అవకాశం చాలా అరుదుగా వస్తుందని, వచ్చిన అవకాశాన్ని కలెక్టర్ చాలా బాగా సద్వినియోగం చేసుకుని జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించారని మంత్రి తెలిపారు. పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత మాట్లాడుతూ నందికొట్కూరు వాసి ఐన కర్నూలు కలెక్టర్ గా పి. రంజిత్ బాషా 14 నెలలు ఇక్కడ

# అగని కుండ పోత వర్షం చెరువులుగా మారిన పొలాలు

: దీపకల్పముగా మారిన మూడు గ్రామాలు
: రాక పోకలు కట్
: నంద్యాలజిల్లాలో 758.4.6యంయం
: అత్మకూరులో అత్యదికముగా 94.8యంయం
: అత్యల్పం శ్రీశైలం 2.4యంయం,అళ్లగడ్డం 2.4యంయం



**కోవెలకుంట్ల, సెప్టెంబరు 12,ప్రభాతవార్త**
బంగాళాఖాతము ఏర్పడన అల్పపీడన ప్రభావతముతో గురువారము సాయంత్రము నుండి శుక్రవారము ఉదయం వరకు కుండ పోతగా వర్షము కురిసింది. అందులో బాగంగా అత్మకూరులో 94.8యంయం, వెలుగోడు 77.4యంయం, బనగానపల్లెలో 63.4యంయం, బేతంచెర్ల 43.4యంయం, ఉయ్యాలవాడలో 40.6యంయం, పాములపాడులో 37.6యంయం, పగిడ్యాలలో 30.6యంయం, జూపాడుబంగ్లాలో 30.6యంయం, మహానందిలో 30.4,
సంజామల్లో 25.2యంయం, కోవెలకుంట్లలో 23.0యంయం, నంద్యాల రూరల్లో 22.2,నందికోట్కూరులో 22.2యంయం, అవుకులో 19.4, కొత్తపల్లెలో 18.8యంయం, గడివేములలో 17.8యంయం, డోన్‌లో 17.8యంయం, ప్యాపిలిలో 13.4, దొర్నిపాడులో 13.4, చాగలమర్రిలో 13.2, రుద్రవరములో 11.2నందానయల అర్బన్‌లో 11.0. గోస్పాడులో 7.2 యంయంగా నమోదు అయింది. అయిన కూడా వరుసగా వర్షాలు కురువడముతో పంట పొలాలు చెరువును తలపిస్తున్నారు. పొలాల్లో ఎటుచూసిన వర్షము నీరే కనిపిస్తుంది. సీజన్‌లో సాగు చేస ఉద్యానవన పంటలైన నిమ్మ జామ పంటల్లో వర్షము నీరునిల్వ ఉండటము చెట్లు రంగు మారుతుతున్నారు. అలాగే రైతులు కెసి, యస్అర్‌బిసి, కుందూ, తెలుగుగంగ మీ దఆదార పడి సాగుచేసిన వరి పత్తి, మొక్క జొన్న మినుము, కంది. పంటలు నీటమునిగాయి.ఇక రబీ కోసం ఏర్పాటు చేసున్న పొలాలల్లో ఎటు చూసిన వర్షపు నీరు చెలేరులను తలపిస్తుంది. ఇప్పటికే పొలాల్లో నీటి శాతము అదికమై కలుపు మొక్కలు అదికము కావడముతో రైతులు వాటిని తొలగించడానికి నానా తంటాలు పడుతున్నారు. దీనికి తోడు బుదవారము నుండి వర్షము ఏకదాటిగా పడుతుండటము ఇక రబీ కష్టమే అనే రీతిలో రైతులు అందోళన చెందుతున్నారు. ఇక కుండ పోవ వర్షానిక కుందూ నది ఉగ్రరూపము దాల్చుతునే ఉంది. నిన్న మొన్నటి వరకు సోమశీల దెబ్బతో విల విలాడిన కుందూ పరివాహ గ్రామాలు ఈవర్షము మరింత ఇబ్బందులు పడుతున్నాయి.ముఖ్యంగా కోవెలకుంట్ల మండలంలోని వల్లంపాడు, సోమశీల దెబ్బకు పంటలు నీట మునగడమే కాకుండా పొలాుల ఇసుక మేర వేశాయి. ఈవర్షము అ మేటు మరింత అదికము కానున్నాయి. చేతికి అందివచ్చే మొక్క జొన్న పంట వర్షం దాటికి పూర్తిగా దెబ్బతిన్నది.ఇక కోవెలకుంట్ల మండంలోని వల్లంపాడు, చిన్నకొప్పెర్ల లింగాల గ్రామాలు ద్వీపకల్పముగా మారియి. ఇతర గ్రామాలతో వారికి సంబందాలు కట్ అయ్యాయి.దీనితో అర్టిసి బస్సుసర్వీసులను రద్దు చేసింది. అలాగే సంజామల మండలంలో పాలేరు వాగు ఉదృతికి రాక పోకులు పూర్తిగా బంద్ అయ్యాయి. ఇలాగే ఈరాత్రి వర్షము కురిస్తే ఇక అగ్రామాల పరిస్తితి ఏవిదముగా ఉంటుందో చెప్పలేము.




# అన్ని మతాలను సమానంగా గౌరవిస్తాం : మంత్రి టీజీ భరత్

: ధర్వేశ్ ఖాద్రి మసీదును సందర్శించిన మంత్రి

**కర్నూల్ హాస్పిటల్ సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:**
అన్ని మతాలను తాను సమానంగా గౌరవిస్తానని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. నగరంలోని పదవ వార్డులో ఆధునికరించిన ధర్వేశ్ ఖాద్రి దర్గాను రాష్ట్ర మంత్రి టీజీ భరత్ సందర్శించారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు మహబూబ్ ఆధ్వర్యంలో మసీదు కమిటీ ప్రతినిధులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మసీదులో విద్యను అభ్యసించే విద్యార్థులకు రాష్ట్ర మంత్రి టీజీ భరత్ చేతుల మీదుగా సైకిల్స్ ను అందజేశారు. అనంతరం మంత్రి టీజీ భరత్ మసీదును ఆధునికరించిన నేపథ్యంలో మసీదు కమిటీ ప్రతినిధులను అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ కర్నూల్ నగరంలో కుల, మతాలకు అతీతంగా అందర్నీ కలుపుకొని పోవడమే లక్ష్యంగా



ముందుకు సాగుతున్నామని చెప్పారు. అందరినీ కలుపుకొని పోతున్నా... కొందరు తమను కమ్యూనల్ గా ప్రచారం చేస్తారని.. అలా చెప్పిన వారి వ్యాపారాల్లో ఒకే సామాజిక వర్గానికి చెందిన వారు ఉంటారని చెప్పారు. తమ సంస్థలో అన్ని సామాజిక వర్గాల వారు ఉంటారన్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని, వారి ఆశీస్సులు నిరంతరం తమపై ఉండాలని ఆకాంక్షించారు. తాము అందరినీ కలుపుకొని కర్నూలు అభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగుతున్న నేపథ్యంలో అల్లాహ్ దయతో మీరందరూ గత ఎన్నికల్లో తనకు ఓట్లు వేసి గెలిపించారని, భవిష్యత్తులో ఇదే సహకారం అందించాలని చెప్పారు. వక్ఫ్ బోర్డు కాంప్లెక్స్ ను మరింత అభివృద్ధి చేసి పేద ముస్లింలకు సహాయం చేసే విధంగా ముందుకు వెళ్తామని చెప్పారు. అనంతరం మసీదు కమిటీ ప్రతినిధి మహబూబ్ తదితరులు మాట్లాడుతూ కర్నూల్ నగరంలో కుల మతాలకతీతంగా సేవలు అందించడంలో టీజీవి కుటుంబం అందరికీ ఆదర్శప్రాయమని చెప్పారు. ముఖ్యంగా రాష్ట్ర మంత్రి టీజీ భరత్ గత 15 నెలల కాలంలో కర్నూల్ నగరాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తున్నారని చెప్పారు. రానున్న కాలంలో కర్నూలు మరింత అభివృద్ధి చెందుతుందని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులు సూరి మన్సూర్ అలీ ఖాన్, టిడిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# 32 బైక్ లు స్వాధీనం.. నిందితుడు అరెస్ట్






**కర్నూలు, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త :**
కర్నూలు నగర పరిసరాల్లో చోరీకి గురైన 32 మోటార్ సైకిల్ లను కర్నూలు టూ టౌన్ పోలీసులు రికవరీ చేశారు. 16 లక్షల విలువ చేసే వాహనాలతో పాటు నిందితున్ని శుక్రవారం అరెస్టు చేశారు. ఈ సందర్భంగా కర్నూలు డిఎస్పీ జె. బాబు ప్రసాద్ , కర్నూలు టు టౌన్ సిఐ నాగరాజారావు, ఎస్సైలు సతీష్, మల్లికార్జున తో కలిసి కర్నూలు రెండవ పట్టణ పోలీసుస్టేషన్ లో నిందితుని వివరాలను మీడియా సమావేశంలో వెల్లడించారు. కర్నూలు పట్టణంలోని భూపాల్ కాంప్లెక్స్ దగ్గర ఒక బైక్ దొంగలించారని కర్నూలు, లక్ష్మీనగర్ కు చెందిన నిరంజన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారన్నారు. ఆ మేరకు పోలీసులు ఒక స్పెషల్ టీమ్ గా ఏర్పడి నిందితున్ని పట్టుకోవడాని చర్యలు చేపట్టారన్నారు. ఆ క్రమంలో కర్నూలు సుంకేశుల రోడ్డులో ఉన్న రెండు వాగుల వద్ద ఈ రోజు తెలంగాణ రాష్ట్రం, గద్వాల పట్టణం, దౌదురాళ్ళ కాలనీకి చెందిన తెలుగు జయంత్ అలియాస్ జస్వంత్ ను అరెస్టు చేసి, అతని నుండి 32 బైక్ (హోండాషైన్ , హిరో హోండా, యూనికార్న్ ) లను రికవరీ చేయడం జరిగిందన్నారు. వీటి విలువ రూ. 16 లక్షల వరకు ఉంటుందన్నారు. రికవరీ చేసిన బైక్ లు పలు పోలీసుస్టేషన్ పరిధులలో కూడా బైక్ దొంగతనాల పై కేసులు నమోదు అయినావన్నారు. ఆయా పోలీసుస్టేషన్ లకు రికవరి చేసిన బైక్ ల గురించిన సమాచారం అందిస్తామన్నారు. వాహనం ఇంజిన్ నెంబర్, బైక్ చాస్ నెంబర్ ద్వారా సంబధించిన బైక్ యజమానులకు బైక్ లు అప్పగిస్తామన్నారు. కర్నూలు టౌన్ లోని పలు జంక్షన్స్ , హాస్పిటల్స్ , రాత్రి ఇళ్ళ దగ్గర పార్కింగ్ చేసిన బైక్ లను నిందితుడు దొంగలించినట్లు గుర్తించామన్నారు. సిసి కెమెరాల సహాయంతో ఈ కేసులను సులువుగా చేధించడానికి వీలయిందన్నారు. బైక్ లు రికవరీ చేసిన పోలీసులను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారన్నారు.

# కుందూకు భారీగా చేరిన.. వర్షపు నీరు



–దెబ్బతిన్న వరిపైర్లు

**ఉయ్యాలవాడ, సెప్టెంబర్ 12, ప్రభాతవార్తః**
మండల పరిధిలో ఉన్నటువంటి ఉయ్యాలవాడ, బోడెమ్మనూరు, రూపనగుడి, ఇంజేడు తదితర గ్రామాల్లో ఉన్న కుందూవాగు గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు చిన్నచిన్న వంక వాగుల్లో ఉన్న నీరు మొత్తం ఒక్కసారిగా ప్రవహించడం చేత నీరు అంతా ఒకేసారి కుందూ వాగులో చేరడంతో కుందూవాగు ఒక ఉధృతంగా ఏర్పడి రోడ్డుపైకి నీరు చేరడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. కుందూవాగు దిగువన ఉండే వరి పైరులలో అధికశాతం ఎక్కువ రైతులే ఉండడం చేత అధికంగా నీరుచేరడంతో వరిపైర్లు దెబ్బతిన్నాయి. ఎంతో ఖర్చుచేసి రైతులు వరిపైర్లను సాగుచేయడం జరిగింది. దెబ్బతిన్న పైర్లను చూసి రైతులు విలవిలలాడుతూ కన్నీరుపెడుతూ బాధ పడుతున్నారు. రైతులు పడుతున్న బాధలుచూసి వారికి తగిన పారితోషికం ప్రభుత్వం అందించి అదుకోవాలని రైతులు కోరుతున్నారు.

# ఉప్పొంగిన వేదావతి..!

- ఆంధ్ర-కర్ణాటక రాష్ట్రాలకు స్తంభించిన రాకపోకలు



**హాలహర్వి, సెప్టెంబరు12, ప్రభాతవార్త;**
మండలంలో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలోని చింతకుంట, బాపురం, గూళ్యం తదితర గ్రామాల్లో వంకలు, వాగులకు భారీగా వరదనీరు రావడంతో ఉప్పొంగి పోతున్ననయి. గూళ్యం సమీపంలో ఉండే వేదావతి నదికి భారీగా నీరు రావడంతో ఆంధ్ర, కర్ణాటక రాష్ట్రాలకు రాకపోకలు స్తంభించిపోయాయి. దీంతో ఆంధ్ర, కర్ణాటక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గూళ్యం గ్రామ ప్రజలు కర్ణాటకలోని బళ్లారి, సిరుగుప్ప, బసరకోడు తదితర గ్రామాలకు వెళ్లేందుకు అవస్థలు పడుతున్నారు. వేదావతి నదికి భారీగా వరదనీరు రావడంతో ప్రమాదమని తెలిసినా పుట్టి ప్రయాణం చేస్తున్నారు. అలాగే చింతకుంట నుంచి బళ్లారికి వెళ్లే రోడ్డు కోతకు గురికావడంతో చింతకుంట, బళ్లారికి రాకపోకలు నలిచిపోయాయి. అంతేకాకుండా గూళ్యం నుంచి సిద్ధాపురం గ్రామాలకు వెళ్లే దారిలో కట్రవంకకు భారీగా వరదనీరు రావడంతో అవస్థలు పడుతూ వరదనీటిలో నడుచుకుంటూ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.



# ప్రకృతి వ్యవసాయాన్ని బలోపేతం చేయడమే లక్ష్యం

: రైతు సేవా కేంద్ర సిబ్బంది ప్రకృతి వ్యవసాయంపై ప్రత్యేక శిక్షణ



**ఆత్మకూరు, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త :** ఆత్మకూరు డివిజన్ పరిధి లోని రైతు సేవ కేంద్రాలలో పనిచేస్తున్న విఏఏ లు, విహెచ్ఏ లకు మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని శుక్రవారం మండలంలోని ఏంపిడీఓ కార్యాల్నయ లో ప్రకృతి వ్యవసాయం పై శిక్షణను ఆత్మకూరు ఏడిఏ హేమలత , వ్యవసాయ అధికారి ప్రవీణ్ కుమార్ రెడ్డి, ప్రకృతి వ్యవసాయ అడిషనల్ డిపిఎం అబ్దుల్ సలాం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా సలాం మాట్లాడుతూ డివిజన్ లో ప్రకృతి వ్యవసాయాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా చేసుకొని ఈ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. శిక్షణలో పాల్గొన్న గ్రామ స్థాయి విఏఏ, వీహెచ్ఏలకు ప్రకృతి వ్యవసాయంలో పాటించవలసిన సార్వత్రిక సూత్రాలు, ప్రకృతి వ్యవసాయం లో సంఘాల పాత్ర, ప్రకృతి వ్యవసాయ పద్ధతుల పై సమగ్రంగా అవగాహన కల్పించారు. అనంతరం (ఏ. డి. ఏ.) హేమలత మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితి లో ప్రకృతి వ్యవసాయం అనివార్యం అని ప్రతి రైతు సేవా కేంద్ర సిబ్బంది గ్రామస్థాయి లో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది తో కలిసి రైతులకు ప్రకృతి వ్యవసాయం గురించి, పాలుపంటల సాగు గురించి వివరించాలని, రైతులను ప్రకృతి వ్యవసాయం లోకి మార్చడానికి ఒక ప్రణాళికతో ముందు వెళ్లాలని చెప్పడం జరిగింది. వ్యవసాయ అధికారి ప్రవీణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత సమయంలో అధిక మోతాదులో రసాయన మందులు వాడటం వల్ల నేల స్వభావం మారిపోతుంది అని పంటల దిగుబడి కూడా తగ్గిపోయింది అని, గ్రామ స్థాయిలో ప్రకృతి వ్యవసాయాన్ని ముందుకు తీసుకెళ్లడానికి అందరం కలిసి పనిచేయాలని, రసాయన మందుల వినియోగం తగ్గించేలా, ప్రకృతి వ్యవసాయాన్ని రైతు పాటించేలా అందరూ కలిసి పనిచేయాలని, ప్రకృతి వ్యవసాయాన్ని ఉద్దేశించి ఏమైనా సందేహాలు ఉంటే, శిక్షణ కార్యక్రమం లో అడిగి తెల్సుకోవచ్చున్నారు. గ్రామ ఐక్య సంఘాలు, పొదుపు సంఘాలతో కలిసి పనిచేయడం వల్ల ప్రకృతి వ్యవసాయాన్ని మరింత ముందుకు తీసుకు వెళ్ళవచ్చని అబ్దుల్ సలాం (ఏడిపిఎం) పేర్కొన్నారు ప్రకృతి వ్యవసాయంలో పాటించే పద్ధతులు, రైతుల మార్పు గురించి కరీం ఎంఎఫ్ఏ, ఎస్ఆర్పి నరేంద్ర గౌడ్, ఎన్ఎఫ్ఏ నాగరాజు, ఎన్ఎఫ్ఎఫ్ అన్వర్, మాస్టర్ ట్రైనర్ మహబూబ్ భాష, సయ్యద్, రమేష్ నాయక్ లు రైతు సేవా సిబ్బంది కి వివరించటం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ లోని రైతు సేవా కేంద్రం సిబ్బంది అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాణాలకు.. ఖరీదు..!

**(మొదటి పేజీ తరువాయి ) :** సహకారం కూడ మెండుగా ఉన్నట్లు సమాచారం. ఇలా ప్రవేట్ ఆసుపత్రిలో వైద్యులు డబ్బుల కొరకు,చికిత్స కొరకు వచ్చిన రోగుల మృతికు కారణం అవుతున్న వైద్యులపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. చర్యలు ఏవి..?ఎమ్మిగనూరు పట్టణంలో సైతం ప్రైవేలు వైద్యం పద్ధతిగా సాగడం లేదు. ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. శస్త్ర చికిత్సలు, ఆనస్తీషియా, ఔషదాల వినియోగంలో అనేక అక్రమాలు జరుగుతున్నాయన్న ఆరోపణలు ఉన్నాయి. అనుభవం, అర్హత లేనివారు చికిత్స చేస్తున్నారు. సంతాన సాఫల్య చికిత్సలో మరణం సంభవించడానికి ఆనస్తీషియా పరిమితికి మించి ఇవ్వడమే కారణమన్న ఆరోపణలు వచ్చాయి. కానీ నిజాలను బయట పెట్టేదెవరు..? గర్భిణీలు మరణించడానికి వైద్యంలో నిర్లక్ష్యమే కారణమని స్పష్టంగా అర్థమోతోంది. అయినా ఆస్పత్రులపై చర్యలు ఏవి..? ఆదేవిధంగా సోమప్ప సర్కిల్ నందు మెడికల్ దుకాణంలో ఓ వైద్యుడు నిర్లక్ష్యం వల్ల శిశువు మరణం విషయంలోనూ ఎనెన్నన్నో అనుమానాలు.. బాదితులు ఆ సమయంలో ఆందోళనకు దిగడం..అధికారులు బీరాలు పలకడం మినహా.. పటిష్టమైన చర్యలు లేవని ప్రజా సంఘాలు మండిపడుతున్నాయి. అంతేకాకుండా ప్రధాన రహదారి పక్కన ఓ రాజకీయ నాయకుడు ఏర్పాటు చేసిన ఓ ప్రైవేటు వైద్యశాలలో కూడ ఓ గర్భిణి ప్రాణాలు కోల్పోయింది. అయితే గర్భిణీ కుటుంబ సభ్యులతో ఒప్పందం చేసుకుని చేతులు దులుపుకున్నాడు. ఇలా ఎమ్మిగనూరు ప్రైవేట్ వైద్యశాలలో కాన్పు కొసం వచ్చి.. కాటికి వెళ్లిన సంఘటనలు అనేకం చోటుచేసుకుంటున్నా.. బాధ్యులకు ఇంతవరకు శిక్ష పడింది లేదు..? ఇలాగైతే వైద్యం ఎలా బాగుపడుతుంది..? అధికారులు, ప్రజాప్రతినిధులు ఆలోచన చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు ఆరోపిస్తున్నారు.

## కోటకొండ వీఏఓపై చర్యలు తీసుకోవాలి

**దేవనకొండ, సెప్టెంబరు 12, ప్రభాతవార్త;** మండలంలోని పి.కోటకొండ గ్రామంలోని పొదుపు సంఘాల వీఏఓపై చర్యలు తీసుకోవాలని ఝాన్సీ లక్ష్మి, లలిత పొదుపు సంఘాల లీడర్లు బజారమ్మ, లక్ష్మీదేవిలు శుక్రవారం విలేకరులతో వాపోయారు. స్త్రీ నిధికి సంబంధించిన రుణాల చెల్లింపుల డబ్బులు బ్యాంకులో డిపాజిట్ చేయకుండా స్వాహా చేశాడని ఆరోపించారు. ఝాన్సీ లక్ష్మి పొదుపు సంఘం నుంచి రూ.1,47,000, లలిత పొదుపు సంఘం నుంచి రూ.62 వేలు స్వాహా చేసినట్లు ఆరోపించారు. పొదుపు సంఘం బ్యాంకు ఖాతా నుంచి స్త్రీ నిధి రుణానికి జమ అయ్యేలా చేసినట్లు తెలిపారు. పొదుపు ఖాతాలో జమ చేసిన డబ్బులు లేవని స్త్రీ నిధికి కట్ అవుతున్నాయని బ్యాంకు మేనేజర్ తెలపడంతో పొదుపు సంఘాల మహిళలు వీఏఓ ఇంటి వద్దకు వెళ్లి నిలదీశారు. మా డబ్బులు ఇవ్వకపోతే కేసు పెడతామని బెదిరించడంతో స్వాహా చేసిన సొమ్మును తిరిగి ఇచ్చినట్లు వారు తెలిపారు. ఈ విషయంపై ఏపీఎం మాదుల లక్ష్మమ్మను ప్రశ్నించగా వీఏఓపై వచ్చిన అవినీతి ఆరోపణలు వాస్తవమేనని, విచారణ చేపట్టి వాస్తవాలు తేలితే తగు చర్యలు తీసుకుంటామన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం



**చాగలమర్రి, సెప్టెంబరు 12, ప్రభాతవార్త :** ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికై అవార్డులు అందు కున్న ఉపాధ్యాయులను ఎస్టియు ఉపాధ్యాయ సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. శుక్రవారం స్థానిక రిక్వెస్ట్బస్టాపు వద్ద ఉన్న ఎస్టియు కార్యాలయంలో మండల శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయునిగా ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు చేతులమీదుగా అవార్డు అందుకున్న లక్ష్మయ్య, జిల్లాఉత్తమ ఉపాధ్యాయు లు కలెక్టరు చేతుల మీదుగా అవార్డు అందుకున్న మహబుబ్‌బాష, కెజిబివి హిందీ ఉపాధ్యాయురాలు హబిబున్నీసాలను పూలమాలలు శాలువలతో సన్మానించారు. ఉపాధ్యాయ వృత్తిలో నిష్పక్ష పాతంగా విద్యార్థులకు విద్యను అందించి మంచిసేవలు అందించడమే ఉపాధ్యాయుల లక్ష్యమని తెలిపారు.

## ఏఎస్‌డబ్ల్యూఓగా బాధ్యతలు స్వీకరించిన వెంకటరాముడు

– అంకితభావంతో విధులు నిర్వర్తిస్తా... – సంక్షేమ హాస్టళ్ల అభివృద్ధికి కృషి చేస్తా

– ఏఎస్‌డబ్ల్యూఓ వెంకటరాముడు



**ఆదోనిలీగల్, సెప్టెంబరు 12, ప్రభాతవార్త ;** సహాయ సాంఘిక సంక్షేమాధికారిగా అదనపు బాధ్యతలు ఎస్.వెంకటరాముడు తీసుకున్నారు. శుక్రవారం ఆదోనిలోని సాంఘిక సంక్షేమ అధికారి కార్యాలయంలో ఆయనకు హెచ్‌డబ్ల్యూఓలు, కార్యాలయ సిబ్బంది స్వాగతం పలికారు. గతంలో ఇక్కడ పనిచేసిన కె.బాబు నుంచి వెంకటరాముడు సహాయ సంక్షేమాధికారిగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆదోని, ఆలూరు, నందవరం, ఎమ్మిగనూరు ప్రంతాలకు చెందిన హెచ్‌డబ్ల్యూఓలు ఆయనకు ఘన స్వాగతం పలికి సన్మానించారు. వెంకటరాముడు మాట్లాడుతూ విధుల పట్ల అంకితభావంతో పనిచేయడానికి తాను సిద్ధంగా ఉన్నానని తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సాంఘిక సంక్షేమ వసతి గృహ విద్యార్థుల నిమిత్తం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల విషయంలో ప్రభుత్వంతో పోరాడి తమ విధులను అంకితభావంతో నిర్వర్తిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్‌డబ్ల్యూఓలు నాగమద్దయ్య, సి.సిద్ధప్పలతో పాటు ఆలూరు, నందవరం, ఆదోనిలకి చెందిన హెచ్‌డబ్ల్యూఓలు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్.సి హాస్టల్ ను పునఃప్రారంభించండి

: ప్రభుత్వ భవనం ఉన్న.. పట్టించుకోని అధికారులు..



**హోళగుంద, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త :** స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ మోర్య భరద్వాజ్ ఏర్పాటు చేసినటువంటి అర్జీలు స్వీకరణ కార్యక్రమంలో భాగంగా సబ్ కలెక్టర్ కు మాజీ ఎస్ఎఫ్ఐ నాయకులు సిఐటియు నాగరాజు ఎస్ఎఫ్ఐ నాయకులు నాగరాజ్ నవీన్ సతీష్‌లు వినతిపత్రం అందజేశారు.మండల కేంద్రం లోని పాఠశాలలో చదివే బాలురు కోసం 2015 సంవత్సరంలో కొన్ని లక్షల రూపాయలు ఖర్చు చేసి ఎస్.సి బాలుర వసతి గృహం కోసం సొంత ప్రభుత్వ భవనం నిర్మాణం చేపట్టడం జరిగింది. కానీ అది ప్రారంభం అయ్యి దాదాపు రెండు సంవత్సరాలు కూడా గడవక ముందే మూత పడడటం చాలా దారుణం అది ప్రభుత్వ అధికారుల వైఫల్యానికి కారణం అని.హోళగుంద మండల కేంద్రంలో ఉన్న పాఠశాలకు చుట్టూ పక్కన ఉన్న దాదాపు 10 గ్రామాల నుండి విద్యను అభ్యసించ డాని విద్యార్థులు వస్తు ఉంటారు. ఇక్కడ నాలుగు మీడియంలను కలిగి వుండటం విశేషం అందువల్ల అధిక సంఖ్యలో విద్యను అభ్యసిస్తున్నరు.విద్యార్థులు పాఠశాలకు రోజు రావడం వెళ్లడం చాలా ఇబ్బంది కరంగా ఉంటుంది. కావున అదే వసతి గృహం గనక ప్రారంభంలో ఉంటే విద్యార్థులకు చాలా ఉపయోగకరంగా ఉండేది.వారి తల్లిదండ్రులు వలసలు వెళ్ళినా కూడా హాస్టల్లో ఉండి విద్యను అభ్యసించేవారు.కానీ అధికారుల నిర్లక్ష్యం కారణంగా ప్రారంభం అయిన రెండు సంవత్సరాలకె మూత పడటం చాలా దారుణం.కావున ఇప్పటికైనా కలెక్టర్, సబ్ కలెక్టర్ గారు సంబంధించిన అధికా రులు వచ్చే విద్యా సంవత్సరం నుండి ప్రభుత్వ ఎస్సి బాలుర వసతి గృహాన్ని పునఃప్రారంభం చేసి విద్యార్థులకు,ఇక్కడ ఉన్న పేద విద్యాపాల్గొన్నారు తల్లిదండ్రులను దృష్టిలో ఉంచుకుని వసతిని ఏర్పాటు చేస్తారని కోరుతున్నాం అన్నారు. ఎస్ఎఫ్ఐ నాయకులు సమేల్ రాజ్ సునీల్ పాల్గొన్నారు

## ఉల్లి బహిరంగ వేలం

: శని, ఆది వారాల్లో కర్నూలు మార్కెట్ యార్డులో రిటైలర్స్, హోల్సేలర్స్, హోటల్స్, హాస్టల్స్, ఇతర ఏజెన్సీలు, ఆసక్తి ఉన్న వారు బహిరంగ వేలంలో నేరుగా పాల్గొనవచ్చు



**కర్నూలు అర్బన్, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త :** కర్నూలు మార్కెట్ యార్డులో శని, ఆది వారాల్లో (ఈ నెల 13,14 తేదీల్లో) ఉల్లి బహిరంగ వేలం నిర్వహించనున్నామనీ, ఈ వేలంలో రిటైలర్స్, హోల్సేలర్స్, హోటల్స్, హాస్టల్స్, ఇతర ఏజెన్సీలు, ఆసక్తి ఉన్న వారు ఎవరైనా నేరుగా పాల్గొనవచ్చని జాయింట్ కలెక్టర్ డా. బి. నవ్య ఒక ప్రకటనలో తెలిపారు.ఈ నెల 13,14 తేదీల్లో కర్నూలు మార్కెట్ యార్డ్ కు సెలవు ప్రకటించినందున, రైతుల నుంచి మార్క్ ఫెడ్ కొనుగోలు చేసిన 2800 టన్నుల ఉల్లిని బహిరంగం వేలం వేసే కార్యక్రమాన్ని చేపడుతున్నామని జాయింట్ కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమం 13, 14 తేదీల్లో ఉదయం 10 గంటలకు నిర్వహించ బడుతుందని, రిటైలర్స్, హోల్సేలర్స్, హోటల్స్, హాస్టల్స్, కూరగాయల ఏజెన్సీలు, ఆసక్తి ఉన్నవారు ఎవరైనా ఈ బహిరంగ వేలంలో పాల్గొనాలని జాయింట్ కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

## 11 మంది పంచాయతీ కార్యదర్శులకు షోకాజ్ నోటీసులు జారీ

– నాలుగు రోజులలో సంజాయిషీ ఇవ్వకపోతే శాఖ పరమైన చర్యలు

**గోనెగండ్ల, సెప్టెంబరు 12, ప్రభాతవార్త :**

గోనెగండ్ల మండలంలోని 11 మంది పంచాయతీ కార్యదర్శులపై జెడ్పీ సీఈవో నాసరరెడ్డి తీవ్ర స్థాయిలో అగ్రహారం వ్యక్తం చేశారు.శుక్రవారం గోనెగండ్ల మండలంలోని గంజహళ్లి,గోనెగండ్ల గ్రామాలలో జెడ్పి సీఈవో నాసరరెడ్డి పర్యటించారు.గంజహళ్లి గ్రామంలో పారిశుద్ధ్యపనులు,సరిగా లేకపోవడం గ్రామ శివార్లలో చెత్త చెదార చేరి ఉండటం మురుగునీరు ఎక్కడి పడితే అక్కడ నిలిచి ఉండటం ప్రభుత్వం చేపడుతున్న ఇతర కార్యక్రమాలు కూడా సక్రమంగా నిర్వహించక పోవడంతో గంజహళ్లి గ్రామ అదికారులపై ఆయన తీవ్ర స్థాయిలో అగ్రహం వ్యక్తం చేశారు.అలాగే మండలంలోని మిగతా గ్రామాలలోని పారిశుద్ధ్య పనులు,చెత్త నుంచి సంపద తయారు చేయడం వంటి పనులు సక్రమంగా నిర్వహించడం లేదని తెలిపోవడంతో మండలంలోని 11 గ్రామ పంచాయతీ కార్యదర్శులపై ఆయన అగ్రహం వ్యక్తం చేయడమే గాక వారిపై షోకాజ్ నోటీసులు జారీ చేయాలని ఎంపీడీవో మణిమంజరి ని సీఈవో అదేశించారు.దీంతో ఎంపీడీవో మణిమంజరి 11 మంది గ్రామ పంచాయతీ కార్యదర్శులను షోకాజ్ నోటీసులు జారీ చేశారు. నాలుగు రోజుల లోపు తగిన సంజాయిషీ ఇవ్వాలని సంజాయిషి సంతృప్తి కరంగా లేక పోతే వారిపై శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో తెలిపారు. ఈవోఆర్డీ ఈనంతశయన,పలు గ్రామ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## హంద్రీ పరివాహక గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**గోనెగండ్ల, సెప్టెంబరు 12, ప్రభాతవార్త :**

గోనెగండ్ల మండలంలోని హంద్రీ పరివాహక గ్రామాల ప్రజలు,రైతులు అప్రమత్తంగా ఉండాలని తహశీల్దార్ రాజేశ్వరి కోరారు.శుక్రవారం రాజేశ్వరి మాట్లాడుతూ గాజులదిన్నె ప్రాజెక్టులో నీటి మట్టం 376.64 మీటర్లు ఉంది.కావున జీడీపీ అధికారులు హంద్రీ నదికి నీటి విడుదల చేస్తున్నాము కావున పరివాహక గ్రామాలైన గాజులదిన్నె, ఐరన్‌బండ, నేరుడుప్పల, పిల్లిగుండ్ల. లింగందిన్నె, గంజహళ్లి,హెచ్ కైరవాడి, పుట్టపాశం, వేముగోడు, తిప్పనూరు, ఒంటెడుదిన్నె, ఎర్రబాడు గ్రామాలకు చెందిన రైతులు,ప్రజలు,మహిళలు,పిల్లలు నీటి పరివాహక ప్రాంతాలకు వెళ్లరాదన్నారు.మరో రోజులు అనగా 14వ తేది వరకు భారీ వర్ష సూచనలు ఉన్నందున ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని కోరారు.పోలాలకు వెళ్ల రాదని, నానిన మట్టి మిద్దెలలో నీవాసం ఉండరాదన్నారు. అలాగే మహిళలు హంద్రీనదిలో బట్టలు ఉతికేందుకు,పిల్లలు ఈతకు వెళ్ల రాదని తెలిపారు.

## నగరడోనలో డెంగ్యూ కేసు నమోదు



**చిప్పగిరి, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త :** చిప్పగిరి మండలంలోని నగరడోన గ్రామవాసి నరసింహా శెట్టి, (70) వృద్ధునికి డెంగు లక్షణాలు బయటపడినట్లు కర్నూలు ప్రభుత్వ వైద్య అధికారులు నిర్ధారణ చేశారు. దీంతో శుక్రవారం చిప్పగిరి వైద్య అధికారి అఫ్రోజ్ జహాన్ ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది మండలంలోని నగర డోన గ్రామంలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి గ్రామస్తులకు రక్త పరీక్షలు నిర్వహించారు. అలాగే గ్రామంలో శానిటేషన్ స్ప్రే పిచికారి కూడా గ్రామ సర్పంచ్ మల్లమ్మ ఆధ్వర్యంలో చేయించారు. గ్రామంలో ఎవరికైనా జ్వరము జలుబు దగ్గు వంటి లక్షణాలు ఉంటే వెంటనే స్థానిక హెల్త్ సెంటర్లో గానీ, ప్రభుత్వ ఆసుపత్రిలో కానీ పరీక్షించుకొని నిర్ధారణ చేసుకోవాలన్నారు. ఎవరో అధైర్యపడవద్దని కాచి చల్లార్చిన నీటిని తాగి, చేతులను సబ్బుతో శుభ్రపరచుకొని ఆరోగ్య సూత్రాలను పాటించాలన్నారు. సిహెచ్ఓ వెంకటేశ్వర్లు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, తదితర అధికారులు పాల్గొన్నారు.

## క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ తప్పనిసరి..



**కర్నూలు కార్పొరేషన్, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:** పట్టణ ప్రణాళిక విభాగ సిబ్బందితో కమిషనర్ పి. విశ్వనాథ్ఎల్ఆర్‌యస్‌పై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలి అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు, చార్జిషీట్లు తప్పనిసరి.నగరంలో పట్టణ ప్రణాళిక విభాగ అధికారులు, ప్లానింగ్ కార్యదర్శులు క్షేత్ర స్థాయిలో నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని నగరపాలక కమిషనర్ పి. విశ్వనాథ్ ఆదేశించారు. శుక్రవారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయీస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో"ఓపెన్ ఫోరం" కార్యక్రమం నిర్వహించారు. కమిషనర్ మాట్లాడుతూ.. దీర్ఘకాలంగా పరిష్కారం కాని సమస్యలను పరిష్కరించేందుకు, సమన్వయ లోపం వల్ల జాప్యం జరగకుండా, ప్రజలు తిరగాల్సిన అవసరం లేకుండా తక్షణ సేవలు అందించడానికి ప్రతి శుక్రవారం"ఓపెన్ ఫోరం" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ప్లానింగ్ కార్యదర్శులను ఉద్దేశించి మాట్లాడుతూ – ఎల్ఆర్‌యస్ పథకం పై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని ఆదేశించారు. ప్రతి ప్లానింగ్ కార్యదర్శి తన సచివాలయ పరిధిలో ప్రతిరోజూ పర్యటించి అక్రమ నిర్మాణాలను గుర్తించి, చార్జిషీట్లు దాఖలు చేయాలని స్పష్టంగా పేర్కొన్నారు. అనధికారిక లేఅవుట్లను ఎల్ఆర్‌యస్ పథకం ద్వారా క్రమబద్ధీకరించాలని సూచించారు. సిడి వేస్ట్ మేనేజ్మెంట్‌ను సమర్థవంతంగా నిర్వహించి, నిర్మాణదారులకు తగిన అవగాహన కల్పించాలని ఆదేశించారు.అదేవిధంగా ఎల్టిపిలతో కూడా కమిషనర్ చర్చించి, ప్లానింగ్ కార్యదర్శులతో సమన్వయాన్ని బలోపేతం చేయడం, ఎదురయ్యే సమస్య లను తక్షణమే పరిష్కరించడం పై దృష్టి సారించారు. ఓపెన్ ఫోరంలో వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించారు. అదనపు కమిషనర్ ఆర్.జి.వి. కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, సిటీ ప్లానర్ ప్రదీప్ కుమార్, డిసిపి వెంకట రమణ, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష పాల్గొన్నారు.

## బీఎస్ఎన్ఎల్ సేవలు అందించడంలో జిల్లాను అగ్రగామిగా నిలిపేందుకు అధికారులు కృషి చేయాలి..

: ఎంపీ బస్తిపాటి నాగరాజు



**కర్నూలు, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త ప్రతినిధి :** ఒడిశా రాష్ట్రం లో మాదిరిగానే మన రాష్ట్రంలో కూడా అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో బీఎస్ఎన్ఎల్ సేవలను వినియోగించేలా ముఖ్యమంత్రి చంద్రబాబుదృష్టికి తీసుకెళ్తానని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు అన్నారు.. కర్నూలు నగరంలోని బీఎస్ఎన్ఎల్ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన బీఎస్ఎన్ఎల్ (టెలికామ్ అడ్వైసరీ కమిటీ ) టీ.ఏ.సీ మెంబెర్స్ చాగి మల్లికార్జున రెడ్డి అట్టెకల్ జీవన్ కుమార్ చంద్రశేఖర్ భాస్కర్ సమావేశం లో పాల్గొన్నారు. బీఎస్ఎన్ఎల్ లో నెలకొన్న సమస్యలు, బీఎస్ఎన్ఎల్ అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యల పై చర్చించారు. ఎంపీ బస్తిపాటి నాగరాజు మాట్లాడుతూ బీఎస్ఎన్ఎల్ సేవలను అందించడంలో జిల్లాను అగ్రగామిగా నిలిపెందుకు అధికారులు కృషి చేయాలని కోరారు.. బీఎస్ఎన్ఎల్ లో ఏ సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకొస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. బిఎస్ఎన్ఎల్ జనరల్ మేనేజర్ జి. రమేష్ గారు ,డిప్యూటీ జనరల్ మేనేజర్ కె .రాజేశ్వర రావు గారు , ఏజీఎం పి. శ్రీనివాసరావు గారు, టీ.ఏ.సీ మెంబర్లు చాగి మల్లి కార్జునరెడ్డి అట్టెకల్ జీవన్ కుమార్ చంద్రశేఖర్ భాస్కర్ మరియు బిఎస్ఎన్ఎల్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## సీతారాం ఏచూరి ఆశయాల కోసం కృషి చేయాలి

– సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం.డి.అంజిబాబు

**ఆలూరు, సెప్టెంబరు 12, ప్రభాతవార్త;**

కామ్రేడ్ సీతారాం ఏచూరి ఆశయ సాధన కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం.డి.అంజిబాబు పిలుపునిచ్చారు. శుక్రవారం ఉదయం ఆలూరులోని జ్యోతిబసు భవనంలో సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి సభను నిర్వహించారు. చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం నారాయణస్వామి అధ్యఓతన జరిగిన సభను ఉద్దేశించి పార్టీ జిల్లా నాయకులు ఎం.డి.అంజిబాబు మాట్లాడుతూ సీతారాం ఏచూరి జీవితం మొత్తం ప్రజాశ్రేయస్సు కోసం అంకితం చేశాడన్నారు. దేశంలో కమ్యూనిస్టు పార్టీ ఉద్యమానికి దిశా దశ మార్చిన గొప్ప నాయకుడు సీతారాం ఏచూరి అని అన్నారు. ఆయన అడుగుజాడల్లో ప్రతిఒక్కరూ నడవాలన్నారు. రాబోయే కాలంలో దేశంలోని బీజేపీ, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలను పోరాటాలకు సన్నద్ధం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం ప్రాంతీయ నాయకులు కృష్ణ,మైన, షాకీర్, విటల్, ఈరన్న, ఐద్వా నాయురాలు షేకన్‌బి, రాధా, మహేశ్వరి, హమాలీ సంఘం నాయకులు వీరేష్, నాగరాజు, పరశురాం, గోవిందు పాల్గొన్నారు.

## నాటు సారా సీజ్



**నందికొట్కూరు, సెప్టెంబరు 12, ప్రభాతవార్త :** ఎక్సైజ్ శాఖ జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తనిఖీలు నిర్వహిస్తుండగా పట్టణంలోని సిఎస్ఐ పాలెంలో బొల్ల వరపు వెంకటరమణ నాటు సారా అమ్ముతున్నట్లు సమాచారం వచ్చిందని దాడులు చేసి 10 లీటర్ల నాటు సారా స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సి.ఐ.రామాంజనేయులు తెలిపారు. ఎస్సైలు జఫరుల్లా, భాష్యం శ్రీనువాలు, సిబ్బంది సుధీర్ కుమార్, మధుప్రసాద్, శ్వేతారాణి పాల్గొన్నారు.

## కళాఉత్సవ్‌లో ప్రతిభ కనపరచిన వెల్దుర్తి కెజిబివి విద్యార్థినీలు

– ఫోక్ డా న్స్ విభాగంలో జిల్లాలో 3వ స్థానం సాధించిన కెజిబివి విదా ర్థినీలు..



**వెల్దుర్తి, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త :** కర్నూలు నగర సమీపంలోని డైట్ తాండ్రపాడులో 11.9.2025 జరిగిన కళా ఉత్సవ్-2025 కార్యక్రమంలో కెజిబివి వెల్దుర్తి పాఠశాలలో చదివే 9,10 తరగతుల విద్యార్థినీలు ఫోక్ డ్యాన్స్ విభాగంలో పాల్గొని జిల్లాలో 3వ స్థానం సాధించారు.9వ తరగతి తేజశ్రీ, 10వతరగతిలో తేజస్విని, యన్.వసంత, కె.క్రాంతికుమారిలు ఈ ఫోక్ డ్యాన్స్ లో ప్రతిభ కనపరిచారు.వీరికి ప్రశంసాపత్రాలతో పాటు షీల్డును అందజేశారు. విద్యార్థినీ లకు ఫోక్ డ్యాన్స్ నేర్పించిన బయాలజీ ఉపాధ్యాయురాలు ఆర్.ఉషారాణి, విద్యార్థినీలకు శుక్రవారం స్థానిక కెజిబివి పాఠశాలలో ప్రిన్సిపాల్ డి.షాకీరాబేగం ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## పీఏపీఎస్‌లకు 36 టన్నుల యూరియా



**వెలుగోడు, సెప్టెంబరు 12, ప్రభాతవార్త :** వెలుగోడు మండలంలోని వెలుగోడు, రేగడగూడూరు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలకు 36 టన్నుల యూరియా వచ్చిందని ఏపీ స్వాతి తెలిపారు. ఈసందర్భంగా తహసీల్దారు శ్రీనివాసులు గౌడ్, సింగిల్ విండో అధ్యక్షులు మండ్ల శంకర్‌రెడ్డి, పోలీసుశాఖ వారి సమన్వయంతో శుక్రవారం యూరియాను రైతులకు పంపిణీ చేశారు. అమె మాట్లాడుతూ వెలుగోడుకు 12 టన్నులు, రేగడూగూదూరుకు 24 టన్నుల యూరియా రావగం జరిగిందన్నారు. అనంతరం సింగిల్ విండో అధ్యక్షులు మండ్ల శంకర్‌రెడ్డి మాట్లాడుతూ సొసైటీలో సభ్యత్వం తీసుకున్న ప్రతి రైతుకు యూరియా ఇవ్వడం జరిగిందన్నారు. రైతులకు కొరత లేకుండా ప్రభుత్వం యూరియా సరఫరా చేస్తుందన్నారు.

## కనకదాసు విగ్రహాల జోలికొస్తే ఎంతటివారినైనా సహించేది లేదు

– కురువ సంఘం జిల్లా కార్యదర్శి కురువ వీరేష్



**కౌతాళంరూరల్, సెప్టెంబరు 12, ప్రభాతవార్త;** కురువల ఆరాధ్య దైవమైన భక్త కనకదాసు విగ్రహాల జోలికొస్తే ఎంతటివారినైనా సహించేది లేదని కురువ సంఘం కౌతాళం మండల అధ్యక్షులు, జిల్లా కార్యదర్శి కురువ వీరేష్ అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గంలోని మణేకుర్తి గ్రామంలో గుర్తు తెలియని వ్యక్తులు కురువ కులస్తుల ఆరాధ్య దైవం భక్త కనకదాసు విగ్రహాన్ని ధ్వంసం చేశారన్నారు. ఈ దాడిలో కనకదాసు విగ్రహానికి చెయ్యి తెగిపడిందన్నారు. ఇలాంటి దాడులు పిరికిపందెల చర్య అని అన్నారు. దాడి చేసిన వారిని వెంటనే శిక్షించేలా పోలీసుశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. లేనిపక్షంలో కురువ కులస్థుల ఆధ్వర్యంలో ధర్నాలు, రాస్తారోకోలు చేస్తామన్నారు. కురువ సంఘం నాయకులు శివకుమార్, భీరప్ప, వీరలింగ, అనుమేశ, రమేష్, రంగస్వామి పాల్గొన్నారు.

## జ్యోతి ఆశ్రమానికి వైసీపీ నాయకుల విరాళం



**మంత్రాలయం, సెప్టెంబరు12, ప్రభాతవార్త;** మండలంలోని తుంగభద్ర గ్రామంలో ఉన్న జ్యోతి అనాథ ఆశ్రమానికి మాధవరం వైసీపీ నాయకులు మైత్రి జగన్నాథ్ శుక్రవారం రూ.5 వేలు నగదును విరాళంగా అందించారు. వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు వై.ప్రదీప్‌రెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా ఆ విరాళాన్ని అందించారు. ఆశ్రమం నిర్వాహకురాలు ముత్తులక్ష్మికి అందించారు. 52-బసాపురం లివింగ్ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు సామేలు అయ్యగారు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కేకు కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అందరికీఈక స్వీట్లు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనివాసులు, మధు, సంతోష్, వాకిలీ నాగరాజు, సిద్ధయ్య, నరసన్న, బెళగంటి శాంతిరాజు, చందావలి పాల్గొన్నారు.

## టీడీపీ నాయకుడు జనార్ధన్ తల్లి మృతి

– నివాళ్లు అర్పించిన ఎమ్మెల్యే గిత్తా జయసూర్య



**పాములపాడు రూరల్, సెప్టెంబర్ 12, ప్రభాతవార్తః** పాములపాడు మండలం కృష్ణారావుపేట గ్రామ టీడీపీ నాయకుడు జనార్ధన్ తల్లి కృష్ణకుమారి (75) అనారోగ్యంతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్తా జయసూర్య ఆమె భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళ్లు అరి ్పంచి జనార్ధన్ కుటుంబ సభ్యులకు సంతాపం వ్యక్త పరిచారు. ఆ కుటుంబానికి పార్టీ అన్నివిధాలుగా అండగా ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో టీడీపీ మండల నాయకులు రామలింగేశ్వర్‌రెడ్డి, తిమ్మారెడ్డి, వెంకటేవ్వర్‌రావు, సహకార సంఘం చైర్మన్ గోవింద్, నాయకులు రామకృష్ణ, వెంకటేశ్వర్‌రెడ్డి, సర ్పంచ్ వరప్రసాద్‌రావు, రామస్వామి, నాయకులు మధుసూదన్‌రావు, కృష్ణయ్య, మనోహార్ వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

## ఛాంపియన్ షిప్ సెలెక్ట్ అయిన నారాయణ విద్యార్థులు



**నందికొట్కూరు, సెప్టెంబరు 12, ప్రభాతవార్త :** పట్టణంలోని నారాయణ పాఠశాల విద్యార్థులు ఈ నెల 13 నుండి 14 వరకు హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియం నందు జరిగే ఫస్ట్ ఆసియా ఓపెన్ నేషనల్ టైక్వాండో ఛాంపియన్ షిప్ సెలక్ట్ అయినట్లు మాస్టర్. రాంబాబు తెలిపారు. అత్యంత ప్రతిభ కనపరిచిన దూదేకుల హర్షిత్,బోయపల్లె అజయ్(6వ తరగతి),బోయ హర్షవర్ధన్‌నాయుడు(7వ తరగతి)షేక్ ఇషాక్ (8వ తరగతి)విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్.మాధవి, సిబ్బంది అభినంధించారు.

## పదోతరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత శాతం పెంచేందుకు కృషి చేయాలి-ఎంఇఓ-I ఇందిర

**వెల్దుర్తి, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త :** పదోతరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత శాతం పెంచేందుకు కృషి చేయాలని ఎంఇఓ-1 ఇందిర అన్నారు.మండలంలోని అల్లుగుండు హైస్కూల్‌లో శుక్రవారం ఆమె ఆకస్మిక తనిఖీ చేశారు.ఆన్‌లైన్ క్లాసులతో విద్యార్థులకు బోధిస్తుండడాన్ని ఆమె పరిశీలించారు. మధ్యాహ్న భోజనంలో తప్పనిసరిగా మెనూపాటించాలన్నారు. కోడిగుడ్డు,అరటిపండు,రాగిలడ్డు విద్యార్థులకు ఇవా ్వలని వంట ఏజెన్సీ వారికి సూచించారు.

## సేవలు ప్రశంసనీయం

**(మొదటి పేజీ తరువాయి ) :** పని చేయడం సంతోషంగా ఉందన్నారు.. ప్రభుత్వ పథకాల అమలులో కర్నూలు జిల్లాను మొదటి స్థానంలో ఉంచేందుకు కలెక్టర్ నిరంతరం కృషి చేశారన్నారు.. కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు మాట్లాడుతూ ఇరిగేషన్, విద్య, పరిశ్రమల అభివృద్ధిలో కలెక్టర్ తనదైన ముద్ర వేసారన్నారు..వేదవతి, గుండ్రేవుల పందికోన ప్రాజెక్టులను ముఖ్యమంత్రి దృష్టికి వెళ్లి ప్రధాన ప్రాజెక్టుల జాబితాలో చేర్చారని ఎంపీ ప్రశంసించారు. కలెక్టర్ రంజిత్ బాషా మాట్లాడుతూ... ప్రభుత్వ సహకారంతో జిల్లా అభివృద్ధికి తన వంతు కృషి చేశానని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు..తాను ఈ స్థాయిలో ఉన్నానంటే దానికి కారణం మా అమ్మ గారే అని కలెక్టర్ పేర్కొన్నారు... గ్రూప్ 1 పరీక్షలు రాసి ఆర్డీఓ పోస్ట్ లోకి రావడం జరిగిందన్నారు. జిల్లాలో వర్చువల్ లెర్నింగ్ స్టూడియో ను ఏర్పాటు చేసి 220 హై స్కూల్ లను ఫైబర్నెట్ ద్వారా అనుసంధానం చేసి, టీచర్ల కొరతను అధిగమించి, గత ఏడాది 10 వ తరగతి లో 62 పాస్ ఉత్తీర్ణత శాతం నుండి సప్లిమెంటరీ తో కలుపుకొని 89 శాతం ఉత్తీర్ణత సాధించడం జరిగిందన్నారు. ఆలూరు, పత్తికొండ ప్రాంతాలలో 5 వేల 600 మెగా వాట్ లతో మెగా విండ్ ఎనర్జీ లు వస్తున్నాయన్నారు... పవర్ గ్రిడ్ కార్పొరేషన్ నోడ్ కూడా వస్తుందన్నారు.... హెచ్ ఎన్ ఎస్ ఎస్ కాలువ వెడల్పు పనులు వేగవంతంగా పూర్తి చేశామన్నారు.. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ సొంత జిల్లాలో పని చేసే అవకాశం చాలా తక్కువ మందికి వస్తుందన్నారు..సొంత జిల్లాలో పనిచేసి, జిల్లా అభివృద్ధికి కృషి చేశారని, జిల్లా కలెక్టర్ తో మంచి సమన్వయంతో పనిచేశామని ఎస్పీ పేర్కొన్నారు. పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యామ్ బాబు మాట్లాడుతూ 2014 సంవత్సరంలో కలెక్టర్ గారితో పరిచయం ఏర్పడిందన్నారు.. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పత్తికొండ లో జరిగిన ముఖ్యమంత్రి వర్యుల కార్యక్రమాన్ని చాలా విజయవంతంగా నిర్వహించారన్నారు... తనను ఎప్పుడు ఏ సమస్య మీద కలవడానికి వెళ్లిన చక్కటి చిరునవ్వుతో బాగా పలకరించి ఆప్యాయంతో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తారని తెలిపారు.

# బొల్లవరంలో గుడ్‌టచ్, బ్యాడ్‌టచ్‌పై అవగాహన



**మహానంది, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త :** మహానంది మండలం బొల్లవరం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌పై శుక్రవారం నంద్యాల శక్తిటీమ్ హెడ్‌కానిస్టేబుల్ డిఎన్ ప్రసాద్, వెంకటేశ్వర్లు, రఫీ, మహిళా పోలీస్ స్నేహలత అవగాహన కల్పించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ పిల్లల బయట ఎలా ప్రవర్తించాలి, అపరిచితుల పట్ల ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో అవగాహన కల్పించారు. అత్యవసర సమయంలో డయల్ 100కు ఫిర్యాదు చేయాలన్నారు. మహిళల సంరక్షణ, డ్రగ్స్ ఇతర మాధకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలు, సైబర్ నేరగాళ్లు బాలికలపై లైంగిక వేధింపులు బాలికల భద్రత 112 తదితర అంశాలను వివరించారు. అమ్మాయిలకు నంద్యాల శక్తిటీమ్ అండగా ఉంటుందని ఈవ్‌టీజింగ్ ద్వారా ఇబ్బందులు ఎదురైతే తమను ధైర్యంగా సంప్రదించాలని బాధితురాలు వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. విద్యార్థినిలకు అపద కలిగితే ఏవరిని పిలవాలి అనే సందేహాలు వస్తుంటాయని అపద కలిగితే వెంటనే పోలీసులకు సమాచారం ఇస్తే క్షణాల్లో సహాయం అందించేందు కు సిద్ధంగా ఉన్నారన్నారు. ప్రతిఒక్కరు తమ ఫోన్‌లో శక్తియాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని అపద సమయంలో వినియోగించుకోవాలన్నారు.

## నిబంధనలను అతిక్రమిస్తే చర్యలు తీవ్రతరం

– ఎరువులు, క్రిమీసంహారక డీలర్లకు తీవ్రస్థాయిలో హెచ్చరికలు..



**కోడుమూరు, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త :** ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో సాగు చేసుకున్న పంటలకు వినియోగించే ఎరువులు,క్రిమీ సంహారక మందుల విక్రయాలపై ప్రభుత్వం సూచించిన మేరకు రైతులకు విక్రయాలు జరపాలని, ఈ విషయంపై ఎవరైన నిబంధనలను ఉల్లంగిస్తే అలాంటి వారి లైసెన్స్‌లతో పాటు స్టాప్ సేల్స్ ఉంటాయని కోడుమూరు వ్యవసాయ అధికారి రవిప్రకాష్ హెచ్చరించారు. శుక్రవారం స్థానిక ఆర్‌బికే సెంటర్‌లో మండల స్థాయిలో ఉండే ఎరువులు,క్రిమీ సంహారక మందుల డీలర్లతో ప్రత్యేక సమావేశంను నిర్వహించారు. జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎరువులను ఎమ్మార్పీ ధరలకే విక్రయించాలని, అంతే వాటికి బదులుగా లింక్ కలిపి ఎరువులను విక్రయించరాదన్నారు. అలాగే ప్రతి ఒక రైతు తీసుకున్న ఎరువులకు ఈపాస్ మిషన్‌లో ఎంట్రీతో పాటు వారి ఆధార్‌నమోదు చేస్తూ వారందరికి తప్పని సరిగా బిల్లులను ఇవ్వాలన్నారు. ప్రతి రోజు దుఖాణాలల్లో జరిగే క్రయ విక్రయాలకు సంబంధించిన రికార్డులను ఎప్పటికప్పుడు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. అదే విధంగా క్రిమీ సంహారక మందులను కూడా ఏ ఒక్కరూ కూడా ప్రభుత్వం సూచించిన మందులనే రైతులకు విక్రయించాల్నారు. ఎక్కడా కూడా సమయం దాటిన మందులను విక్రయించరాదన్నారు. రోజు వారి ధరల సూచికలను దుఖాణాల దగ్గర నమోదుంచాలన్నారు. నిబంధనలకు ఎవరైనా విరుద్ధంగా వ్యవహరిస్తే అలాంటి వారి లైసెన్స్‌లను రద్దు చేస్తామని హెచ్చరించారు. ఇలాంటి హెచ్చరికలతో పాటు ఇక నుంచి తాము నిరవదికంగా ఎరువులు,క్రిమీసంహార మందుల డీలర్ల దుఖాణాలపై ఆకస్మికంగా తనిఖీలు చేస్తామన్నారు. వీటిపై తాము పారదర్శకంగా వ్యవహరించి తనిఖీలు చేస్తామని వారికి వివరించారు.

## విద్యార్థులపై.. దాడి చేసిన తేనే టీగలు

– స్థానిక ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో చికిత్సలు



**కోడుమూరు, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త :** స్థానిక మోడల్ స్కూల్‌ల్లో శుక్రవారం విద్యార్థినీ,విద్యార్థులు మధ్యాహ్న భోజన విరామ సమయంలో తేనేటీగలు చేసిన దాడిలో పలువురు విద్యార్థులు గాయాల పాలయ్యారు. పాఠశాల దగ్గర ఉన్న ఒక చెట్టుపై పోసిన తేనేతట్టను అక్కడున్న కొంత మంది ఆకతాయిలు రాళ్లతో కొట్టడంతో వెంటనే ఆ తేనేతట్టుకున్న తేనీగలన్నీ ఒక్క సారిగా విద్యార్థులున్న తరుగతుల గదిలోకి వెళ్లి విద్యార్థులను కుట్టాయి. దీంతో ఒక్క సారిగా పాఠశాలల్లో ఉన్న విద్యార్థులంతా భయంతో బయటకు పరుగులు తీశారు. పాఠశాల ప్రిన్సిపాల్ ఆశాజ్యోతి వెంటనే స్థానిక పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు చేశారు. వెంటనే అక్కడకొచ్చిన పోలీసులు వెంటనే 108 వాహనాలకు సమాచారాలు ఇవ్వగానే వాటిల్లో స్థానిక ప్రభుత్వ పాఠశాలకు తరలించారు. తేనేటీగల దాడిలో దాదాపు 50 మందికి పైగా గాయాలపాలయ్యారు. ఈ మేరకు స్థానిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్లు వెంటనే విద్యార్థులందరికి చికిత్సలు చేయించారు. ఈ ప్రమాదంలో ఏ ఒక్కరికీ ప్రాణపాయాలు లేవని, వీరందరికి స్వల్పంగా గాయాలైన వారందరికీ చికిత్సలు చేయించామని డాక్టర్ నాగరాజు తెలిపారు. మోడల్ పాఠశాలల్లో విద్యార్థులకు తేనే టీగలు దాడులు చేశాయనే సమాచారం తెలియడంతో స్థానిక టీడీపీ నాయకులు రామక్రిష్ణారెడ్డి,గోపాల్ నాయుడు,బలరామ్,కోడుమూరు వైసీపీ జడ్పీటీసీ సభ్యులు బరుసు రఘునాథ్‌రెడ్డి,మండల వైసీపీ కన్వీనర్ బి.రమేష్ నాయుడులు స్థానిక ఆరోగ్య కేంద్రంకు వెళ్లి అక్కడున్న విద్యార్థులను పలకరించి వారందరినీ పరామర్శించారు.

## వైకాపా నంద్యాల జిల్లా ఎస్‌సిసెల్ అధ్యక్షునిగా వై.నాగేశ్వరరావు



**నంద్యాల, సెప్టెంబరు 12, ప్రభాతవార్త ప్రతినిధి :** పార్టీకి 25సంవత్సరాలపాటు సేవలందించిన వైకాపా అభిమాని వై.నాగేశ్వరరావును వైకాపా ఎస్‌సి సెల్ నంద్యాల జిల్లా అధ్యక్షుడిగా పార్టీ ఎంపిక చేయడంతో సేవలకు గుర్తింపు నిచ్చినట్లయింది. పార్టీకి అంకితభావంతో సేవలందించి వీరాభిమాని అయ్యారు. 2004,2009 ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ తరపున శిల్పామోహన్‌రెడ్డి కోసం వార్డు వార్డు పర్యటించి ప్రచారం చేశారు. విధివక్రీకరించి పావురాల గుట్టలో హెలికాప్టర్‌ప్రమాదంలో వైఎస్ఆర్ దుర్మరణం నాగేశ్వరరావును కలచి వేసింది. కొద్దిరోజులు రాజకీయాలకు దూరంగా ఉన్న నాగేశ్వరావు 2014లో వైకాపా తరపున భూమానాగిరెడ్డి రంగంలో ఉండటంతో ఆయన విజయానికి కృషి చేశారు.శిల్పా తనయుడు శిల్పారవిచంద్రకిషోర్‌రెడ్డి రాజకీయాల్లోకి రావడంతో 2019 ఎన్నికల్లో ఆయన విజయానికి కృషి చేశారు. నాగేశ్వరరావు మాట్లాడుతూ పార్టీని నమ్ముకున్నందుకు పదవిని అందించిన దివంగత నేత వైఎస్.రాజశేఖరరెడ్డి కుటుంబానికి, శిల్పామోహన్‌రెడ్డి, శిల్పారవిచంద్రకిషోర్‌రెడ్డి కుటుంబానికి ధన్యవాదాలు తెలిపారు.

## 15న తొగలగల్లులో భజన పోటీలు

**ఆస్పరి, సెప్టెంబరు 12, ప్రభాతవార్త :** ఈ నెల 15న తొగలగల్లు గ్రామంలో భజన పోటీలు జరుగుతాయని సర్పంచ్ అంజినయ్య, గ్రామ పెద్దలు తెలిపారు. గత నెలలో శ్రీసీతారామ లక్ష్మణ విగ్రహాలను ప్రతిష్టాపన కార్యక్రమం నిర్వహించారు. అందుఏలో భాగంగా 41 రోజుల మండల పూజ కార్యక్రమం పురస్కారించుకొని 15న భజన పోటీలు నిర్వహిస్తామన్నారు. ఈ పోటీలలో గెలుపొందిన జట్లకు మొదటి బహుమతి రూ.20016,రెండవ బహుమతి రూ.18016, 3వ బహుమతి రూ.15016, 4వ బహుమతి రూ.12016, 5వ బహుమతి రూ.10016, 6వ బహుమతి రూ.8016, 7వ బహుమతి రూ.6016, 8వ బహుమతి రూ.5016, 9వ బహుమతి రూ.4016, 10వ బహుమతి రూ.3016, 11వ బహుమతి రూ.2016 లను అందజేచనున్నట్లు వారు తెలిపారు. ఈ భజన పోటీలలో పాల్గొనే వారు 15వ తేదీ సాయంత్రం ఏడు గంటలలోపు రూ.500 ఎంట్రిఫీజు చెల్లించి జట్ల పేర్లను నమోదు చేసుకోవాలని నిర్వాహకులు తెలిపారు.

## పట్టణ ప్రజలకు సచివాలయ ఉద్యోగులు మెరుగైన సేవలు అందించాలి



**ఆత్మకూరు, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త :** పురపాలక సంఘంలో ప్రజలకు సచివాలయ ఉద్యోగులు ఎరుగైన సేవలు అందించే విధంగా ముందుండాలని పురపాలక సంఘం సర్కిల్ రీజినల్ డైరెక్టర్ జి. నాగరాజు సచివాలయ సెక్రటరీలకు సూచించారు.శుక్రవారం ఆత్మకూరు మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ ఎల్. రమేష్ బాబు ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మాట్లాడుతూ పట్టణంలోని వార్డు సచివాలయాల సెక్రటరీలు, మున్సిపల్ సిబ్బందితో కలిసి పెండింగ్‌లో ఉన్న ఇంటి పన్ను బకాయిలను సకాలంలో వసూలు చేసే బాధ్యతను ప్రతి సచివాలయ సెక్రటరీ నిబద్ధతతో నిర్వర్తించాలని ఆదేశించారు. ఇంటింటికి వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించి పన్నులు వసూలు చేసే విధంగా చొరవ తీసుకోవాలని నిర్లక్ష్యం చేయరాదని స్పష్టం చేశారు. పన్నులు సమకూరితేనే పట్టణ అభివృద్ధి కార్యక్రమాలు సాఫీగా సాగుతాయని ఆయన గుర్తు చేశారు. వర్షాకాలం కారణంగా దోమల ప్రబలత ఎక్కువగా ఉన్న నేపథ్యంలో ప్రతి వార్డులో బ్లీచింగ్ పొడి స్ప్రే చేసే కార్యక్రమాలను సమయానుకూలంగా నిర్వహించాలని సూచించారు.నీటి నిల్వలు డ్రైనేజీలు ఎప్పటికప్పుడు పరిశీలించి దోమల లార్వాను దశలోనే నిర్మూలించేందుకు చర్యలు చేపట్టాలని సచివాలయ, మున్సిపల్ సిబ్బంది కి ప్రత్యేకంగా ఆదేశించారు. మున్సిపల్ కమిషనర్ ఎల్. రమేష్ బాబు మాట్లాడుతూ పట్టణ శుభ్రత మౌలిక సదుపాయాల మెరుగుదల ప్రజారోగ్య పరిరక్షణలో సచివాలయ సెక్రటరీలు కీలక పాత్ర పోషించాలని అన్నారు. ప్రజా సేవల్లో ఎవరూ నిర్లక్ష్యం చేయరాదని నిర్లక్ష్యం చేస్తే తప్పనిసరిగా చర్యలు తీసుకుంటామని సచివాలయ, మున్సిపల్ అధికారులకు తెలియజేశారు. పట్టణ సచివాలయ ఉద్యోగులు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపరాష్ట్రపతి ఎన్నిక.. బలహీన వర్గాల విజయం



**నందికొట్కూరు, సెప్టెంబరు 12, ప్రభాతవార్త :** భారత ఉపరాష్ట్రపతి ఎన్నిక బలహీన వర్గాల గౌరవానికి సంభందించిన విజయమని బిజెపి ఓబీసి మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు అశ్వినీకుమార్ తెలిపారు. శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన మట్లాడుతు ఎస్సీ,ఎస్టీ,బీసి సమాజానికి దేశ అత్యున్నత పదవులలో ప్రాతినిద్యం రావాలనే ఆకాంక్షలను బిజెపికి అవకాశం ప్రతిసారి నెరవేరుస్తున్నదని,అందుకే సకల జనుల పార్టీగా బిజెపిని ప్రజలు ఆదరిస్తున్నారన్నారు. భారత రాజ్యాంగ పరిరక్షణ, ప్రజాస్వామ్యం సామాజిక న్యాయం ఉపరాష్ట్రపతి భాధ్యతలలోప్రధానమైనవని, కానీ కాంగ్రెస్ పార్టీ ఈ భాధ్యతల్నిరాజకీయ కోణాల్లో చూడటం భాధాకరమని, సామాజిక న్యాయం పట్ల నెహ్రూ కుటుంబానికి ఉన్న హేళన భావజాలాన్ని రాహూల్ గాంధీ కొనసాగిస్తున్నరని ఆయన తెలిపారు. చంద్రాపురం పొన్నుస్వామి రాధాకృష్ణన్ ఉపరాష్ట్రపతిగా ఎన్నిక ద్వారా ఇది వికసిత భారత్‌వైపుకిఅడుగులు జోడిస్తున్నదని ఆయన పేర్కొన్నారు.

## విద్యార్థులకు మెనూ ప్రకారం ఎండీఎం అందించాలి

– దేవి గంజమాల – వెలుగోడులో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆకస్మిక తనిఖీ



**వెలుగోడు, సెప్టెంబరు 12, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలు, ఐసీడీఎస్ కేంద్రాలు, సాంఘిక సంక్షేమ వసతి గృహాలు, రెసిడియన్సీల కేజీబీవీ యందు ప్రభుత్వం నిర్ణయించన మెనూ ప్రకారం పౌష్టికార అహారం అందాంచాలని ఏపీ అహార కమీషన్ సభ్యులు దేవి గంజమాల తెలిపారు. శుక్రవారం వెలుగోడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజన పథకాని అమె తనిఖీ చేశారు. అమె రాష్ట్రం ప్రభుత్వం ఇచ్చిన మెనూ ప్రకారం విద్యార్థుల తరగతి ప్రకారం కొలుమాన వేసి వంట చేస్తున్నారని లేదా అని ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయుడు మాలిక్ ఖాన్‌ను అడిగి తెలుసుకున్నారు. అమె మాట్లాడుతూ గురువారం నుండి నంద్యాల జిల్లాలోని రాష్ట్ర పౌర సరఫరాల చౌక దుకాణాలు, గోదాములను, ప్రభుత్వ పాఠశాలలు, ఐసీడీఎస్ కేంద్రాలు, సాంఘిక సంక్షేమ వసతి గృహాలు, రెసిడియన్సీల కేజీబీవీ, ఏపీ మాడల్ పాఠశాలలను తనిఖీలో భాగంగా రావడం జరిగిందన్నారు. కేంద్రరాష్ట్ర ప్రభుత్వాల ముఖ్య ఉద్దేశ్యం ఏమనగా విద్యార్థులకు నాణ్యమైన పౌష్టిక అహారం అందించి విద్యార్థుల్లో శారీర పట్టిష్టాని పెంపొందించేలా చేయడమన్నారు. విద్యార్థులకు అందించే అహారంలో ఎక్కడ కూడా పొరపాట్లు జరగకుండా చేయాలని తనిఖీలు చేపట్టతున్నట్లు అమె వివరించారు. ముఖ్యంగా విద్యార్థులకు అందించే అహారం, నిత్యావసర సరుకులు, చిక్కీలు, రాగి జావ, ఇతర వాటి కాలపరమితి ప్రధానోపాధ్యాయులు ఎప్పటికప్పుడు పరిశీలిస్తుండా లన్నారు. వంటలు చేసే వంట ఏజెన్సీలు తప్పకుండా గ్యాస్‌పై వంట చేయాలి, వంట గది, పరిసరాలను ఎప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలి, ఏజెన్సీ వారు నిర్లక్ష్యం వహిస్తే వారిపై శాఖపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మధ్యాహ్న భోజనం నాణ్యతపై విద్యార్థులు ధైర్యంగా అభిప్రాయాలను అధికారు లకు తెలియజేయాలన్నారు. జిల్లా ఉపవిద్యాధికారులు శంకర్‌ప్రసాద్, వెంకట రామిరెడ్డి, సీఎంఓ కృష్ణమూర్తి, జీసీడీఓ, ఎంఈఓ బ్రహ్మంనాయక్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రసాయనిక ఎరువులు అధిక వినియోగం వల్ల నేల నాణ్యత దెబ్బతింటుంది



**నందికొట్కూరు, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:** రైతులు పంటల కొరకు రసాయన ఎరువులు మరియు పురుగుమందులు అధికంగా వినియోగించడం వలన నేల నాణ్యత దెబ్బతింటోందని భవిషత్ తరాలకు సురక్షితమైన ఆమారం అంధించాలంటే ప్రకృతి వ్యవసాయ పద్ధతులను అనుసరించాల్సిన అవసరం ఉందని జిల్లా వ్యవసాయ సంచాలకులు ఎం.సి.మద్దిలేటి అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఆత్మ బిల్డింగ్ నందు ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ నాచురల్ ఫార్మింగ్ ద్వారా రైతు సేవ కేంద్రాల సిబ్బందికి శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు పిఎండిఎస్ అనే వినూత్న పద్ధతిని అభివృద్ధి చేశారు. పీఎండిఎస్ అంటే తొలకరి చినుకులకు ముందుగానే 20 నుండి30 రకాల విత్తనాలను(చిరుధాన్యాలుచత్రుణధాన్యాలు,పప్పుదినుసులు,నూనెగింజెలు,పచ్చరొట్టే, ఎరువులు మసాలా దినుసులు,ఆకుకూరలు,కూరగాయల విత్తనాలను విత్తన గుళికలుగా తయారు చేసి పొలంలో విత్తుకొని అచ్చాదనతో భూమిని కప్పి ఉంచాలని ఇలా చేయడం వలన విత్తనాలు సజీవంగా ఉండి 10ఎం.ఎం.వర్షపాతం పడిన వెంటనే మొలిచే అవకాశం ఉందని ఆయన తెలిపారు. అలాగే ఏ గ్రేడ్ ఏటిఎం మోడల్స్ ప్రకృతి వ్యవసాయంలో 9 సార్వత్రిక సూత్రాలలు గురించి ఆయన వివరించారు. రైతులకు బీజామృతం,జీవామృతం,ఘన జీవామృతం తయారి విధానాలు,ప్రధాన పంటలతో పాటు పలు పంటలు సాగు వంటి సాంకేతికతలను తెలియజేసి రైతులకు ఖర్చు తగ్గించి ఆధాయాలు పెంచే మార్గాలను సలహాలను సూచనలు ఇవ్వాలని సిబ్బందికి తెలిపారు. నందికొట్కూరు డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులుఎం.గిరీష్‌బాబు, ఏవో పి.షేక్షావలి,ఎపిసిఎన్ఎఫ్ సిబ్బంది,రైతు సేవా కేంద్ర సిబ్బంది, విఏఏవిహెచ్ఏ ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల సంబంధిత నేరాలపై అవగాహన




**కర్నూలు విద్య, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:** కెవిఆర్ ప్రభుత్వ మహిళా కళాశాల కర్నూలు నందు ఈగిల్ క్లబ్ మరియు ఎన్ఎస్ఎస్ ఆద్వర్యంలో మాధకద్రవ్యాల సంబంధిత నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించడమైంది. మాధకద్రవ్యాల వాడకం వల్ల ఒక వ్యక్తి కాదు కుటుంబ వ్యవస్థ దేశం విచ్చిన్నం అవుతాయని కళాశాల ప్రిన్సిపాల్ డా.కె వెంకటరెడ్డి తెలిపారు. ఎస్ఐ సుజన కుమార్ మాట్లాడుతూ ఈగిల్ వ్యవస్థ తన లక్ష్యం గురించి మాధకద్రవ్యాల దుష్ఫలితాలు వాటిని ఎదుర్కోవాల్సిన అవసరం గురించి వివరించారు. పిల్లలకు దుర్వేసన పర్యవసానాన్ని చక్కటి సందేశానాత్మక లఘు చిత్ర ప్రదర్శన ద్వారా కళ్లకు కట్టినట్టు చూపించారు. హెడ్ కానిస్టేబుల్ ఎలిషా టోల్ ఫ్రీ నంజ1972 యొక్క విశిష్టతను విద్యార్థులకు తెలిపారు. కార్యక్రమ సమన్వకర్తలు విజయలక్ష్మీ (ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్) డాక్టర్ బి నిఖీత (ఈగెల్ క్లబ్ కన్వీనర్/ఎన్ఎస్ఎస్), ప్రొగ్రామ్ ఆఫీసర్ మాట్లాడి దేశం పట్ల మన బాధ్యతతో మెలిగి మన కుటుంబంలో మన చుట్టు వారిలో కూడ ఈ అవగాహన కలగజేయాలని కోరారు. ప్రశ్నోత్తరాల సమావేశంలో విద్యార్థులు చురుగ్గా పాల్గొన్నారు.

## వ్యాపార నిమిత్తం వచ్చే వాహనములో మృతి



**కోవెలకుంట్ల , సెప్టెంబరు 12, ప్రభాతవార్త :** వ్యాపార నిమిత్తము వామణానికి డ్రైవరుగా విదులు చేస్తు నిద్ర రావముముతో బండిని అపుకుని నిద్రిస్తునే నిద్రిలోనే డ్రైవరు మృతి చెందిన సంఘటన గురువారం అర్ధరాత్రికోవెలకుంట్ల పట్టణ శివారులల్లో చోటు చేసుకుంది. యస్ఐ మల్లికార్జునరెడ్డి తెలిపిన వివరాల మేరకు గుంటూరు జిల్లా పత్తిపాడు మండలానికి చెందిన వాహనముతో ఇద్దరు డ్రైవర్లు జాన్‌రాజు(38) శివఅనే ఇద్దరు కలిసి టమోట లోడు కోసం వస్తు నిద్ర మత్తు రావడముతో కోవెలకుంట్ల ఇండియన్ అయిల్ పెట్రోలుబంకువద్ద వాహనము అపుకుని నిద్రించారు,.అయితే శుక్రవారము తెల్లవారు జామున డ్రైవరు శివ రాజును లేపడానికి యత్నించగా నిద్రిలో మృతి చెందాడని మరో డ్రైవరు శివ ఇచ్చిన పిర్యాదులో కేసు నమోదు చేసి శవ పంచనామ నిమిత్తం 108లో ప్రభుత్వ అసుపత్రికి తరలించామని చెప్పారు. మృతుడు రాజన్‌రాజు కుటుంబ సభ్యులుకు సమాచారము ఇవ్వడము జరిగిందని వారు వచ్చిన పిదప పంచనామ చేసి వారికి అప్పగిస్తామని చెప్పారు.

## బొలోరో వాహనం ప్రమాదంలో 9 మేకలు మృతి

: మేకల కాపరికి నష్టపరిహారం ప్రభుత్వం ఇవ్వాలి

**ఎమ్మిగనూరు, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:** ఎమ్మిగనూరు మండల పరిదిలోని బోడబంద గ్రామ సమీపంలో బొలోరో వాహన ప్రమాదంలో 9 మేకలు మృతి చెందడం జరిగియి. మేకల కాపరికి నష్టపరిహారం ఇవ్వాలని గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు మల్లేష్, సంఘం జిల్లా కార్యదర్శి గోవిందు, గొర్రెల సహకార సంఘం జిల్లా డైరెక్టర్ రాముడు శుక్రవారం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఎమ్మిగనూరు మండల పరిధిలో బోడి బంద గ్రామం దగ్గర వెంకట్ రాముడు అనే వ్యక్తి గొర్రెలు మేకలు మేపడానికి వెళుతుండగా బొలోరో వాహనం మేకలపై దూసుకెల్లడంతో వెంకట్ రాముడు సంబంధించిన తొమ్మిది మేకలు చనిపోవడం జరిగింది దీంతో మేకల యజమానికి తీవ్ర నష్టం వాటిల్లింది కావున ప్రభుత్వం స్పందించి నష్టపోయిన మేకల కాపరి వెంకట్రాముడు ఒక్కొక్క మేకు పదివేల రూపాయలు నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## పంపింగ్ మోటార్లు చోరీ..

**హాలహర్వి, సెప్టెంబరు 12, ప్రభాతవార్త;**

మండలంలోని మెదేహాల్ గ్రామంలో గురువారం రాత్రి కట్రవంక ఒడ్డున పంట పొలాలకు సాగునీరు కోసం రైతులు ఏర్పాటు చేసుకున్న పంపింగ్ మోటార్లు చోరీకి గురి అయినట్లు రైతులు శుక్రవారం విలేకరులకు తెలిపారు. కట్రవంక ఒడ్డున మోటార్లు ఏర్పాటు చేసుకుని వర్షపునీటిని పంట పొలాలకు మళ్లించి పంటలు పండించుకని జీవనం సాగిస్తున్నామని రైతులు వాపోయారు. గుర్తు తెలియని వ్యక్తులు పంపింగ్ మోటార్లను దొంగలించుకునిపోయారని తెలిపారు. ఈ విషయాన్ని పోలీసులకు ఫిర్యాదు చేస్తామన్నారు.

## హత్య కేసులో నిందుతులు అరెస్టు

**క్రిష్ణగిరి, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త :**

మండల పరిదిలోని పుట్లూరు గ్రామంలో ఆగస్టు నెల 26వ తారీఖున జరిగిన ఘర్షణలో ఉప్పరి మౌలాలి మృతి చెందటం జరిగింది.ఈకేసుకు సంభందించిన ముద్దాయిలను శుక్రవారం పోలీసులు అరెస్టు చేశారు.పుట్లూరు గ్రామ శివారులోని ఆర్చి దగ్గర ఏ3 నిందితుడు ఉప్పరి గిడ్డయ్య,ఏ4 ముద్దాయి ఉప్పరి గౌరమ్మను నిందుతులను పోలీసులు అరెస్టు చేసి రిమాండుకు తరలించారు.

## అర్చరీలో రాష్ట్రస్థాయి ఎస్‌జిఎఫ్ పోటీలకు రుద్రవరం మోడల్‌స్కూల్ విద్యార్థులు ఎంపిక



**రుద్రవరం, సెప్టెంబరు 12, ప్రభాతవార్త :** ఈనెల 10న కర్నూలులో జరిగిన ఎస్‌జిఎఫ్ అర్చరీలో జిల్లాస్థాయి పోటీల్లో రుద్రవరం మోడల్ స్కూల్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభకనబరచి రాష్ట్రస్థాయి ఎస్‌జిఎఫ్ అర్చరీ పోటీలకు ఎంపికయ్యారు. శుక్రవారం ప్రిన్సిపాల్ సంగెపునాగేశ్వరరావు మాట్లాడుతూ జిల్లా స్థాయినుంచి రాష్ట్రస్థాయిలో ఎంపికైన విద్యార్థులను అభినందించారు. అండర్ 19 విభాగంలో సుప్రజ, ఆచ్చర్య, అండర్ 17 విభాగంలో రాఘవేంద్ర, అలేఖ్య, లక్ష్మికళ్యాణిలు జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. విద్యార్థులను పోటీల్లో విజేతలుగా తీర్చిదిద్దిన ఫిజికల్‌డైరెక్టర్ శ్రీనివాసులను ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

**రుద్రవరం, సెప్టెంబరు 12, ప్రభాతవార్త :**

మండలంలోని అన్ని విద్యుత్ సబ్‌స్టేషన్ల పరిధిలో శనివారం విద్యుత్‌సరఫరాను నిలిపివేస్తున్నట్లు రుద్రవరం మండల విద్యుత్ ఎఇ రాజశేఖర్ తెలిపారు.శుక్రవారం ఆయన మాట్లాడుతూ రెండవశనివారం నిర్వహణ సందర్భంగా ఉదయం9గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు. ప్రజలు సహకరించాలని కోరారు. మూడు ఫేసుల విద్యుత్‌సరఫరాకు సంబంధించి 3గంటల నుంచి 9గంటలవరకు ఆరుగంటలు సరఫరా నిలిపివేసి పనులు పూర్తయిన తర్వాత సరఫరా అందిస్తామన్నారు. వినియోగదారులు, గ్రామప్రజలు సహకరించాలని ఎఇ కోరారు.

## మాదిగ కార్పోరేషన్ చైర్మన్‌ను కలిసిన ఉద్యోగ సంఘం నాయకులు



**తుగ్గలి, సెప్టెంబరు 12, ప్రభాతవార్త :** కర్నూలు జిల్లా పర్యటనకు విచ్చేసిన మాదిగ కార్పోరేషన్ చైర్మన్ డాక్టర్.ఉండవల్లి శ్రీదేవిని ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసి ఉద్యోగుల సమస్యలపై చర్చించడం జరిగిందని జిల్లా అధ్యక్షులు శ్రీరాములు తెలిపారు. ఉద్యోగుల సమస్యలపై చైర్మన్ సానుకూలంగా స్పంధించి ఉద్యోగల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి పరిష్కారం అయ్యేలా నావంతు కృషి చేస్తానని ఆమె హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఉద్యోగుల సంఘం నాయకులు ఆమెను శాలువ కప్పి పూలమాలలతో సత్కరించారు. సంఘం వర్కింగ్ ప్రసిడెంట్ గల్లెల రాముడు,కార్యదర్శి వెంకటస్వామి, జిల్లా నాయకులు టిడిపి ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యాక్షుడు ముత్యాల తిరుపాల్, ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర కో కన్వీనర్ రామకుండ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## శరన్నవరాత్రి ఉత్సవాలకు పట్టు వస్త్రాలు సమర్పణ



**మహానంది, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:** మహానంది క్షేత్రంలో జరిగే శరన్నవరాత్రి ఉత్సవాలకు పట్టువస్త్రాలను హైదరాబాద్‌కు చెందిన వారణాసి రామ్మోహన్‌రావు, విజయలక్ష్మి దంపతులు పట్టువస్త్రాలను శుక్రవారం సమర్పించినట్లు ఆలయ సూపరింటెండెంట్ శశిధర్‌రెడ్డి తెలిపారు. గత కొన్ని సంవత్సరాల నుంచి క్షేత్రంలో జరిగే శరన్నవరాత్రి మరియు మహాశివరాత్రి ఉత్సవాలకు పట్టువస్త్రాలను క్షేత్రంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలను శాస్త్రయుక్తంగా, ఘనంగా ఆలయ ఈవో నల్లకాల్వ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించనున్నామన్నారు. వేదపండితులు నాగేశ్వరశర్మ, ఆలయ ఉప ప్రధాన అర్చకులు శంకరయ్య, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ మల్లయ్య పాల్గొన్నారు.

## మహిళను హాక్కున చేర్చుకున్న స్టార్ సొసైటీ




**నంద్యాల హాస్పటల్, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త :** అర్ధరాత్రి ఒంటరిగా తిరుగుతున్న ఏ.కోడూరుకు చెందిన శిరీషను స్టార్ సొసైటి వారు ఆమెను పోలీసుల సహకారంతో నందమూరి నగర్‌లో ఉన్న స్వధార్ హోమ్ నిర్వాహకులకు అప్పగించారు. నిర్వాహకులు లక్ష్మిదేవి మాట్లాడుతు మహిళలు ఆదరించేవారు లేక రోడ్లపై ఆనాధలుగా ఉండడం చాల ఇబ్బంది కరమని అలాంటి మహిళలను స్వధార్ హోమ్ హాక్కున చేర్చుకుంటుందన్నారు. వారికి రక్షణ కల్పించడమే కాకుండా వారి నైపుణ్యం బట్టి కుట్టు మిషన్, అల్లికలు, వంటి పనులు నేర్పించి వారు సొంతంగా జీవనం చేసుకునేలా చూస్తామని, ఇబ్బందుల్లో ఉన్న ఒంటరి మహిళలు స్వధార్ హోమ్‌ను సంప్రదించాలని ఆమె తెలిపారు.

## రాష్ట్రస్థాయి సెపక్ తక్రా పోటీలకు హత్తిబెళగల్ విద్యార్థులు ఎంపిక



**ఆలూరు, సెప్టెంబరు12, ప్రభాతవార్త;** మండలంలోని హత్తిబెళగల్ జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి సెపక్ తక్రా పోటీలకు ఎంపికైనట్లు హెచ్ఎం రామసుబ్బయ్య తెలిపారు. శుక్రవారం ఎంపికైన విద్యార్థులను అభినందించారు. హెచ్ఎం మాట్లాడుతూ బాలుర విభాగంలో పి.మౌలా హుసేన్, కె.వరణ్‌కుమార్, షమీర్‌బాషా, బాలికల విభాగంలో కె.ఆకాంక్ష,లు ఎంపికయ్యారన్నారు. అనంతపురం జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి సెపక్‌తక్రా పోటీల్లో విద్యార్థులు పాల్గొంటారన్నారు. తమ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు క్రీడల్లో రాణించేలా శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయులు కాసీం, చంద్రశేఖర్‌నాయుడు, నరహరి, అమీరాబాను, పీఈటీ చిన్నబాబు పాల్గొన్నారు.

## ఘనంగా భూమా శోభానాగిరెడ్డి మెమోరియల్ కళాశాలలో ప్రెషర్స్ డే



**ఆళ్లగడ్డ, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:** ఆళ్లగడ్డ పట్టణంలోని భూమా శోభానాగిరెడ్డి మెమోరియల్ కళాశాలలో అగ్రికల్చర్ డిపొల్మో, వెటర్నరీ డిప్లొమో విద్యార్థిని విద్యార్థులు ప్రెషర్స్ డే శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈప్రెషర్స్ డే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆళ్లగడ్డ టీడీపీ యువనాయకుడు భూమా జగత్‌విఖ్యాత్‌రెడ్డి హాజరయి మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించడంతో పాటు వ్యాయామ, స్పోర్ట్స్‌లలో పాల్గొనాలన్నారు. అలాగే మంచి ఉత్తీర్ణతతో ఫలితాలు సాధించి ఉన్నతస్థాయికి చేరుకొని తల్లిదండ్రులకు, కళాశాలకు మంచిపేరు తీసుకురావాలని ఆయన కోరారు. భూమా శోభమ్మ, భూమా నాగిరెడ్డి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. బండారు నాగేంద్రయాదవ్, కళాశాల యాజమాన్యం అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## నంద్యాలలో వీధికుక్కలు, దోమల బెడద

: పట్టించుకోని మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు

**నంద్యాల, సెప్టెంబరు 12, ప్రభాతవార్త :**




నంద్యాల పట్టణంలో వీధికుక్కలు, దోమలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని సిపిఐ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సిపిఐ పట్టణ కార్యదర్శి కె.ప్రసాద్, సహాయ కార్యదర్శులు భూమిని శ్రీనివాసులు, లక్ష్మిదేవి, ఎఐటియుసి పట్టణ కార్యదర్శి డి.శ్రీనివాసులు, మహిళా సమాఖ్య పట్టణ కన్వీనర్ సుశీలమ్మలు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పట్టణ కార్యదర్శి కె.ప్రసాద్ మాట్లాడుతూ పట్టణంలో వీధి కుక్కలు గుంపులు గుంపులుగా తిరుగుతూ కనపడిన వారిని కరుస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నాయన్నారు. వార్డులలో ప్రజలు తమ ఇండ్లకు పోవాలంటే వాహనదారులను పాదచారులను పరిగెత్తిస్తున్నాయన్నారు. దీంతో ప్రజలు పరుగెత్తే క్రమంలో క్రిందపడి గాయాలపాలైనారన్నారు. మహిళలు, వృద్ధులు, చిన్నపిల్లలను విచక్షణ రహితంగా కరుస్తూ ఉన్నాయన్నారు. ఈ సమస్యలను మున్సిపల్ అధికారులు పట్టించుకవడం లేదన్నారు. పివి.నగర్ దగ్గర డంపింగ్‌యార్డులో కుక్కల కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్సకు హాల్ నిర్మించారన్నారు. రూ.కోటికి పైగా వ్యయం చేసినా అది నిరుపయోగంగా మారిందన్నారు. వార్డులలోని కాలువల్లో పూడిక తీయక దోమలు వృద్ధి చెంది కాలనీ వాసులను కుట్టడంతో డెంగ్యూ, మలేరియా వ్యాధులతో అల్లాడుతున్నారన్నారు. తూతూమంత్రంగా మున్సిపల్ అధికారులు ఫాగింగ్ చేయడం వల్ల ఒరిగిందేమి లేదన్నారు. మున్సిపల్ అధికారులు పట్టణ ప్రజలతో పన్నులు చెల్లించుకోవడం తప్పితే సమస్యలుపట్టించుకోరని విమర్శించారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు ఈ సమస్యలు పరిష్కరించకపోతే భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయాన్ని దిగ్బంధనం చేస్తామని ప్రసాద్ హెచ్చరించారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేసిన మంత్రి ఫరూక్



**నంద్యాల, సెప్టెంబరు 12, ప్రభాతవార్త ప్రతినిధి**
నంద్యాల ఎన్‌జీఓకాలనీ కో ఆపరేటివ్ ఫంక్షన్ హాలు నందు నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర న్యాయ శాఖ, మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండి.ఫరూక్ చేతుల మీదుగా 18వ వార్డునకు సంబంధించిన పోలేరుమాధవి అనే రోగికి రూ.6లక్షలను ముఖ్య మంత్రి సహాయనిధ క్రింద చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి.ఫరూక్ మాట్లాడుతూ పేద ప్రజలు ఆపదలో ఉంటే నేనున్నాను అని ఆదుకోవడం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మంచి మనసుకు నిదర్శనమన్నారు. ఎక్కువ ప్రమాదాలు, అనారోగ్య కారణాల వల్ల వచ్చే వారికి ఆరోగ్యం విషయంలో జాగ్రత్తలు వహించాలని, ప్రమాదాలు జరుగకుండ తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పేద ప్రజలు ఏదైనా ప్రమాదంలో ప్రాణాపాయస్థితిలో ఉన్నా, ఆరోగ్యపరంగా ప్రాణం మీదకు వచ్చినపుడు అత్యవసరంగా శస్త్రచికిత్సకు అవసరమైన డబ్బులు లేకపోవడం వారి స్థోమతకు మించి వ్యయం చేయాల్సి వచ్చినప్పుడు నాకు విన్నవించకున్న సందర్భంలో వారి ఆవేదన విని అప్పటికప్పుడు దగ్గరుండి ముఖ్యమంత్రి సహాయనిధి సాయానికి దరఖాస్తు చేయించానన్నారు. అలా శస్త్రచికిత్సకు సంబంధించి మాధవి అనే రోగికి రూ.6లక్షలు చెక్కు రూపంలో బాధిత కుటుంబీకులకు చెక్కురూపంలో అందజేశామన్నారు. ఈ సందర్భంగా ఎన్‌జిఓ కాలనీ ప్రజలు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో కొందరు హౌసింగ్ బోర్డుకు సంబంధించిన సర్వేనెంబరు వేసి బేతంచర్ల రిజిష్టరు ఆఫీసు నందు ఫేక్ రిజిష్టర్లు చేయించారన్నారు. ఈ విషయాన్ని మీడియా బహిర్గతం చేయడం వల్ల మున్సిపాల్టీ వారు ఫేక్ రిజిష్టర్లను మాత్రమే నిషేధం చేయకుండ హౌసింగ్‌బోర్డుకు సంబంధించిన మొత్తం సర్వేనెంబరు నిషేధం లిస్టులో ఉంచారన్నారు. దీని వల్ల హౌసింగ్ బోర్డు నందు క్రయవిక్రయాలు, బ్యాంకు రుణాలు తీసుకోవడం పూర్తిగా నిలిచిపోయాయన్నారు. దీంతో చాలా మంది ప్రజలు ఇబ్బందులు పడుతున్నాం న్నారని విశ్రాంత బ్యాంకు అధికారి రామక్రిష్ణ, టీచర్ మురళి ఎస్‌బిఐ అధికారి కేశవ్‌లు హౌసింగ్ బోర్డు కృష్ణారెడ్డి, తోటరామయ్య, తదితరులు యూనియన్‌గా ఏర్పడి మంత్రి దృష్టికి తీసుకువెళ్లగా స్పందించి కలెక్టరుకు మున్సిపల్ కమీషనర్‌కు పలు పర్యాయాలు ఫోన్లో సంప్రదించి నిషేధపు లిస్టులో నుంచి తీసి వేయాలని చెప్పారన్నారు. మంత్రి చొరవతో కొద్దికాలంలోనే నిషేధపు లిస్టులో నుంచి తీసి వేశారన్నారు. హౌసింగ్ బోర్డులో సొంత ఇండ్లను నిర్మించుకుని నివసిస్తున్న ప్రజలందరు సంతోషాన్ని వెలిబుచ్చుతూ కృతజ్ఞతగా ఆయనకు అభినందనలు తెలియజేస్తూ మంత్రిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో జెవయర్ ఫంక్షన్ హాల్ కమిటీ మెంబరు మనియార్‌ఖలీల్‌కు స్టేట్ మైనార్టీ బోర్డు పదవి లభించడం వల్ల సొసైటీ ప్రసిడెంట్ నారాయణ, వైస్‌ప్రెసిడెంట్ తోట రామయ్య, కార్యదర్శి కరిముల్లా, కమిటీ సభ్యులు కలిసి సన్మానించామన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి.ఫయాజ్, నంద్యాల పట్టణ టిడిపి అధ్యక్షులు, డైరెక్టర్ మనియార్ ఖలీల్, విశ్వనాథరెడ్డి, వార్డు ప్రజలు, 18వ వార్డు ఇంచార్జి తోటరామయ్య, టిడిపి నాయకులు రామిరెడ్డి, శ్రీకాంతనాయుడు, పెన్షనర్స్ గౌరవ మాజీ అధ్యక్షులు తోటరాజగోపాల్, మాజీ బ్యాంకు అధికారి రామక్రిష్ణ, మిలిటరీ మహేష్, డివిఎస్ కృష్ణారెడ్డి, సొసైటీ ప్రెసిడెంట్ నారాయణ దామోదర్, మహేష్, వెంకటేశ్వర్లు, చలపతి, మల్లేష్, సత్తార్, భాస్కర్ రావు, తెలుగుదేశం కార్యకర్తలు,పాల్గొన్నారు.

## బనగానపల్లెలో మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సుడిగాలి పర్యటన..

**నంద్యాల, సెప్టెంబరు 12, ప్రభాతవార్త ప్రతినిధి**



బనగానపల్లె పట్టణంలో పలు వీధుల్లో విస్తృతంగా పర్యటించి, పట్టణంలో జరుగు తున్న అభివృద్ధి కార్యక్రమాలను పర్యవేక్షించిన రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి.. బనగానపల్లెలోని కర్ణముద్దీన్ కాలనీలో రూ. 68 లక్షలతో చేపట్టిన సీసీ రహదారులు సీసీ డ్రైన్ల అభివృద్ధి పనులను అధికారులతో కలిసి పరిశీలించిన మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి.. కరీం బాగ్ వీధిలో 60 లక్షలు ఖాజీవాడ, బీలీ టాకీస్ వీధిలో రూ. 70 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్లు డ్రైన్ల అభివృద్ధి పనులను పరిశీలించిన మంత్రి ఈ సంద ర్భంగా అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేయడంతో పాటు, అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి పలు సూచనలు, సలహాలు చేసిన మంత్రి అదే సమయంలో పట్టణంలో నూతనంగా కరెంటు పోల్స్ ఏర్పాటు చేస్తున్న క్రమంలో.. రోడ్లపై అడ్డుగా ఉన్న పాత కరెంట్ పోల్స్ ను తొలగించాలని విద్యుత్ శాఖ అధికారులకు మంత్రి ఆదేశం పెద్దపీర్ల చావిడి, మంగళవారం పేటలో రూ. 75 లక్షలతో చేపట్టిన సీసీ రహదారులు డ్రైన్ల నిర్మాణ పరిశీలించిన అనంతరం.. స్థానికంగా పెద్ద పీర్ల చావిడి పరిధిలో అంగన్వాడి కేంద్రం భవన నిర్మాణంకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు మంత్రి ఆదేశం..ఈ పర్యటనలో భాగంగా పట్టణంలోని స్థానిక మహిళలు ఆయా సమస్యలను మంత్రి దృష్టికి తీసుకురాగా సానుకూలంగా స్పందించిన మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి స్థానికంగా పట్టణంలో పలుచోట్ల చెత్తచెదారంతో వీధులు అపరిశుభ్రంగా ఉండటంతో అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసిన మంత్రి వర్షాకాలం సీజన్ నేపథ్యంలో, వైరల్ ఫీవర్లు, డయారేయా, అంటు వ్యాధులు ప్రబలకుండా, పరిసరాలను శుభ్రంగా ఉంచాలని మంత్రి ఆదేశం పట్టణంలోని కర్ణముద్దీన్ వీధిలో ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్ ను పరిశీలించిగా.. వాటర్ ప్లాంట్ మరమ్మతుపై మంత్రి దృష్టికి ప్రజలు, తీసుకురాగా, త్వరలోనే వాటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన మంత్రి





## రూ.33.33 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణి

**- ఎమ్మెల్యే భూమా అఖీల ప్రియ**



**ఆళ్లగడ్డ, సెప్టెంబర్ 12, ప్రభాతవార్తః**
సీఎం సహాయ నిధి కింద ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంజూరు చేసిన రూ.33.33 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధిత 40 మంది కుటుంబాలకు ఎమ్మెల్యే భూమా అఖీల ప్రియ శుక్రవారం తమ కార్యాలయంలో పంపిణి చేశారు. సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు తీసుకున్న బాధిత కుటుంబ సభ్యులు భూమా అఖీల ప్రియ, సీఎం నారా చంద్రబాబు నాయుడులకు కృతజ్ఞతలు తెలిపారు.

## అవినీతి అధికారులపై చర్యలు

**: నకిలీ ఇళ్ల పట్టాలు జారీ వివాదంపై లోకాయుక్త చర్యలు**

**కర్నూలు, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త :**
నకిలి ఇళ్ల పట్టాలు జారీచేసిన ఒకప్పటి కల్లూరు తాసిల్దార్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ లపై లోకాయుక్త చర్యలకు ఆదేశించింది. కర్నూలు జిల్లాకు చెందిన ఫిర్యాదుదారుడు వి.మురళీధర్ రెడ్డి, ప్రభుత్వ ఉద్యోగులైన అప్పటి కల్లూరు మండల తహశీల్దార్ టి. అంజనా దేవి మరియు కల్లూరు మండలం, లక్ష్మీపురం గ్రామ రెవెన్యూ అధికారి కె.ఎల్.వరప్రసాదరావు ఇరువురు కలిసి దుపాడు గ్రామంలోని సర్వే నెం.15/4లో రూ.4,00,000/లు లంచం తీసుకొని కొంతమంది లబ్ధిదారులకు చట్టవిరుద్ధంగా నకిలీ ఇంటి స్థల పట్టాలను జారీ చేశారని ఆరోపిస్తూ, ఆంధ్రప్రదేశ్ లోకాయుక్త సంస్థ నందు ఫిర్యాదు చేశారు. ఆంధ్రప్రదేశ్ ఉప లోకాయుక్త పి.రజని నదరు ఫిర్యాదుపై విచారణ జరిపి, ఉత్తర్వులు జారీ చేశారు. సంస్థ ఆదేశాలను అనుసరించి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ భూపరిపాలన ప్రధాన కమీషనర్ మరియు ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, కర్నూలు జాయింట్ కలెక్టర్ ద్వారా విచారణ నిర్వహించి, సదరు మాజీ తహశీల్దార్ టి.అంజనా దేవి మరియు మాజీ వి.ఆర్.ఓ. కె.ఎల్.వరప్రసాద రావులపై క్రమ శిక్షణా చర్యలు తీసుకొని టి.అంజనా దేవి, మాజీ తహశీల్దార్, కల్లూరు మండలం వారికి ఒక సంవత్సరం పాటు వేతన శ్రేణి తగ్గింపు, (పెన్షన్పై ప్రభావం లేకుండా), మరియు కె.ఎల్.వరప్రసాదరావు, మాజీ గ్రామ రెవెన్యూ అధికారి, కల్లూరు మండలం, లక్ష్మీపురం గ్రామం వారికి రెండు వార్షిక వేతన ఇంక్రిమెంట్లు నిలిపివేశారు.

## పెద్ద హరివనం మండల ఏర్పాటుకు కృషి చేయండి.




**ఆదోని సెప్టెంబర్ 12 ప్రభాతవార్త**
ఆదోని జిల్లాతో పాటు,ఆదోని మండలంలోని పెద్ద హరివాణం గ్రామాన్ని మండలంగా ఏర్పాటు చేసేందుకు కృషి చేయాలని పెద్దహరివాణం సాధన కమిటీ సభ్యులు ఆదినారాయణ రెడ్డి, మెడికల్ నాగరాజ్, కుప్పలదొడ్డి గర్జప్ప, గురులింగ, రంగారెడ్డి, రంగస్వామి,హల్వి లింగన్న తదితరులు శుక్రవారం గ్రామం నుంచి ప్రత్యేక వాహనాల తీసుకుని కర్నూలుకు బయలుదేరారు. స్థానిక కర్నూల్ ఎంపీ నాగరాజు స్వగృహములో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండల ఏర్పాటు పై చర్చించారు.అనంతరం ఎంపీ నాగరాజు మాట్లాడుతూ ఆదోని జిల్లా తో పాటు పెద్ద హరివనం మండలం కేంద్రంగా ఏర్పాటు కు కృషి చేస్తానన్నారు.కమిటీ ముందు తన గళాన్ని బలంగా వినిపిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం జాయింట్ కలెక్టర్ నవ్యకు, మంత్రి టీజీ భరత్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల సాధన కమిటీ సభ్యులు హనుమంతు, లింగన్న,భాస్కర్, మారెప్ప,సిద్ధప్ప, వీరారెడ్డి, షేక్షు, నరేష్, వీరేష్ తోపాటు హానవల్ గోపాల స్వామి,కృష్ణతోపాటు పదిమంది పాల్గొన్నారు.

## దెబ్బతింటున్న మొక్కజొన్న పంటలు

**-కూలిన మట్టిమిద్దెలు**

**కొత్తపల్లె, సెప్టెంబర్ 12, ప్రభాతవార్తః** మండలంలో గురువారం నుంచి శుక్రవారం వరకు 18.08 మి.మీల వర్షపాతం నమోదు అయింది. కుండపోతగా కురిసిన వర్షాలకు మొక్కజొన్న పంటలకు తీవ్ర నష్టం వాటిల్లుతుంది. చేతికి అందివచ్చే సమయంలో ఈవర్షం మొక్కజొన్న కంకి దశను నాశనం చేస్తుందని రైతులు అందోళన చెందుతున్నారు. గువ్వల కుంట్ల గ్రామంలో వర్షానికి పోత నాగమణికి చెందిన మట్టిమిద్దె, గద్వాల సుబ్బమ్మకు చెందిన మట్టిమిద్దెలు కూలాయి. ఇందులో వున్న వంటసామాగ్రి, బియ్యం బస్తాలు నానిపోయాయని అధికారులు చొరవచూపి న్యాయం చేయాలని బాధితులు కోరుతున్నారు.



## ఖచ్చిత నిర్ధారణ - సమర్ధవంతమైన చికిత్సకు పథాలజీ కీలకం : విసీ డాక్టర్ పి. చంద్రశేఖర్

**కర్నూల్ హాస్పిటల్ సెప్టెంబర్ 12 ప్రభాతవార్త :**
రోగ నిర్ధారణలో పథాలజీ విభాగం ఇచ్చే రిపోర్టులే వైద్యానికి ఆధారం. ఖచ్చితమైన నిర్ధారణ ఉన్నప్పుడు మాత్రమే సమర్థవంతమైన చికిత్స సాధ్యం అవుతుంది. అందుకే పథాలజీ విభాగంపై మరింత దృష్టి సారిస్తూ, పరిశోధనలకు ప్రాధాన్యత ఇస్తున్నాం. ప్రత్యేకంగా పీజీ రీసెర్చ్ కార్యకలాపాల కోసం 10 కోట్ల రూపాయలు, మెడికల్ టీచర్లకు 2 లక్షల చొప్పున, యూజీ స్కాలం "షిప్‌లకు 70 లక్షలు కేటాయించాం" అని ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ ఉపకులపతి డాక్టర్ పి. చంద్రశేఖర్ తెలిపారు.శుక్రవారం కర్నూలు మెడికల్ కాలేజీలో ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ పాథాలజీ అండ్ మైక్రో బయాలజీ (ఐఎపిఎం) ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు జరుగుతున్న ఏపీ పాథ్‌కాన్- 2025" కాన్ఫ రెన్స్‌ను ఆయన జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఐఎపిఎం ప్రెసిడెంట్ డాక్టర్ నీరజ మైరెడ్డి అధ్యక్షత వహించారు.ప్రతి కళాశాలలో రీసెర్చ్ కమిటీ తప్పనిసరి ఉపకులపతి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు



నాయకత్వంలో క్వాంటం టెక్నాలజీ దిశగా అడుగులు వేస్తోందని, వైద్య విద్యా రంగంలో కొత్త టెక్నాలజీలను ప్రవేశపెట్టడంలో ముందంజలో ఉందని తెలిపారు. ప్రతి మెడికల్ కళాశాలలో ప్రత్యేక రీసెర్చ్ కమిటీ ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు.పథాలజీ రిపోర్టులే కీలకం అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ హాస్పిటల్స్ సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, జబ్బులకు సముచిత వైద్యం అందించడంలో పథాలజీ విభాగం ఇచ్చే రిపోర్టులకంటే ముఖ్యమైనది మరొకటి లేదు. యువ వైద్యులు ఎప్పటికప్పుడు నూతన ఆవిష్కరణలను తెలుసుకోవాలి" అని అన్నారు.పేషెంట్ ట్రీట్‌మెంట్‌కు పథాలజీ సహకారం తప్పనిసరి కెఎంసీ ఇన్‌చార్జ్ ప్రిన్సిపల్ డాక్టర్ హరిచరణ్ మాట్లాడుతూ, రోగులకు సర్జరీ చేయాలన్నా, చికిత్స అందించాలన్నా పథాలజీ రిపోర్టులే వైద్యులకు మార్గదర్శకమని పేర్కొన్నారు. ఆర్గనైజింగ్ ఛైర్మన్ డా. బాలీశ్వరి కాన్ఫరెన్స్ ఆర్గనైజింగ్ ఛైర్మన్, పథాలజీ విభాగాధిపతి డాక్టర్ బాలీశ్వరి మాట్లాడుతూ, రాష్ట్రస్థాయి కాన్ఫరెన్స్ కర్నూలు మెడికల్ కాలేజీలో జరుగుతున్నందుకు గర్వంగా ఉందన్నారు. రాష్ట్రంలోని వివిధ మెడికల్ కళాశాలలు, ప్రముఖ సంస్థల నుండి విచ్చేసిన వైద్యులు పరిశోధనలో కొత్త ఆవిష్కరణలపై అప్డేట్‌లను పంచుకుంటారని తెలిపారు. కాన్ఫరెన్స్ విజయ వంతానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రిటైర్డు విసి డాక్టర్ ఏ.వి. కృష్ణమరాజు, ఐఎపిఎం సెక్రటరీ డాక్టర్ మారుతి, అబ్జర్వర్ డాక్టర్ శ్రీనివాసులు, ట్రెజరర్ డాక్టర్ కుమార్ రాజు, విభాగాధిపతి డాక్టర్ పివి. రమణ బాబు, డాక్టర్ రేవతి, వివిధ కళాశాలల ప్రొఫెసర్లు, అసోసియేట్లు, అసిస్టెంట్లు, పీజీలు తదితరులు పాల్గొన్నారు.

## మైనరు బాలిక కిడ్నాప్ అత్యాచారం కేసులో.. 21సంవత్సరాలు జైలు శిక్ష

**నంద్యాల,సెప్టెంబరు 12,ప్రభాతవార్తప్రతినిధి**
నంద్యాల పట్టణంలోని రోజాకుంట వీదిలో మైనరు బాలికను కిడ్నాపుచేసి అత్యాచారము చేసినకేసులో ముద్దాయికి 21సంవత్స రాలుజైలు శిక్ష, 35000నదు చెల్లించాలని న్యాయ స్థానము శుక్రవారము తీర్పు వెల్లడించింది, 2018 నంవబరు నెల 14వ తేదిన కుమ్మరి మల్లయ్య అనే అనే వ్యక్తి ఇచ్చిన పిర్యాదుతో పోలీసులు అత్యాచారము, పోక్స్ కింద కేసు నమోదు చేశారు నాడు పోలీసులు కేసు నమోదు ప్రకారము మల్లయ్యకూతురు పట్టణంలోని ప్రవేటు పాఠశాల్లో 10వ తరగతి చదువుతుందని 14వ తేది 11 నెల 2018లో సాయంత్రము 5.30నిమిషాలకు తాను తన బార్య వ్యాపార నిమిత్తము బయటకు వెల్లడము జరిగిందని తిరిగి రాత్రి 8గంటలకు ఇల్లు చేరుకున్నామని పిర్యాదు చేశారు.దీనితో కూతురు కనిపించ లేదని వెతికించాలని పిర్యాదు చేశారు. అయితే అదే వీదిలో రౌడీగ షీటరు అయిన సాకే రాజ్‌కుమారు ప్రేమ పేరుతో అమెకు మాయ మాటలు చెప్పి కిడ్నాపు చేసి పలు ప్రదేశాలు తిప్పి గదుల్లో బందించయి పలుమార్లు బలవంతముగా అమెను శారీరకంగా అరుభవించాగు దీనితో అతనినిఅరెస్టు చేసి రిమాండుకు పంపామని నేడు తుది తీర్పు ఇవ్వగా 21సంవత్సరాలు జూలు శిక్ష, 35000 జరిమానును న్యాయస్థానము విదించిందని పోలీలు చెప్పారు.

## ఆత్మకూరు కస్తూర్బా గాంధీ ఉన్నత పాఠశాలను" ఆకస్మిక తనిఖీ"

**: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యురాలు దేవి గంజిమాల**

**ఆత్మకూరు సెప్టెంబర్12 ప్రభాతవార్త :**
పట్టణంలోని కస్తూర్బా గాంధీ ఉన్నత పాఠశాలను శుక్రవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యురాలు" దేవి గంజి మాల" ఆకస్మిక తనిఖీ చేశారు. ముందుగా స్కూలు ప్రత్యేక అధికారిని శ్యామల, సిబ్బంది ఆమెకు పూలమాలతో స్వాగతం పలికారు. అనంతరం తనిఖీలో భాగంగా పాఠశాలలో పిల్లలకు తయారుచేసిన అన్నం గుడ్డు రసం సాంబారు పప్పు క్యాబేజీ కర్రీ వడ్డించడానికి సిద్ధంగా ఉన్న ఆహారాన్ని పరిశీలించారు. ఆమె స్వయంగా ఆహారాన్ని భుజించారు .అనంతరం స్టోర్ రూమ్ తనిఖీ చేస్తూ, స్టోర్ రూమ్ లో భద్రపరిచి వలసిన ఆహార పదార్థాలను జాగ్రత్తగా భద్రపరచాలని, తక్కువ నాణ్యతతో ఉన్న ఆహార వస్తువులను వాడరాదని, అధికారి నాణ్యతతో ఉన్న ఆహార వస్తువులు మాత్రమే వాడాలని , నాణ్యత లేకపోతే కాంట్రాక్టర్లతో వచ్చిన వస్తువులను వెనక్కి పంపే సిబ్బంది అధికార యంత్రాంగం ముందుండాలని వివరించారు సెకండ్ క్వాలిటీ ఆహార పదార్థాలను ఎప్పటికీ వినియోగించకూడదని తెలిపారు . విద్యార్థినీలకు ఆహార పదార్థాలు అవసర సరుకులు పరపర చేసే కాంట్రాక్టర్లతో అధికారులు కుమ్మక్కై నాణ్యత లేని ఆహార వస్తువులను తక్కువ క్వాలిటీ వాడితే తప్పనిసరిగా చర్యలు ఉంటాయని తెలిపారు. మేము ఏ గ్రేట్ క్వాలిటీ వస్తువులు ఇస్తుంటే సప్లయర్స్ వారు సెకండ్ క్వాలిటీ ఇస్తారని, అలాంటి వారి పైన పై అధికారులకు ఫిర్యాదు చేయాలని, పై అధికారులు జాయింట్ కలెక్టర్కు ఫిర్యాదు చేస్తారని, అప్పటికీ వారిలో మార్పు రాకపోతే వెంటనే క్యాన్సల్ చేయాలని తెలిపారు. చక్కెర, కందిపప్పు, బెల్లం, వేరుశనగ, చింతపండు, వస్తువులన్నీ కూడా సెకండ్ క్వాలిటీ తోనే ఉన్నాయని ,ఎట్టి పరిస్థితుల్లో వీటిని వాడరాదని తెలిపారు. ఉదయం., పాల తో మొదలు.. రాత్రి పండు వరకు క్వాలిటీ వస్తువులే వాడాలని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెల్ఫేర్ స్కీమ్ ద్వారా పిల్లలకు క్వాలిటీ గల వస్తువులనే అందించాలని ప్రభుత్వం యొక్క లక్ష్యం అన్నారు. హై స్కూల్, హాస్టల్స్, అంగన్వాడి, మొదటి వాటిల్లో మెనూ



కరెక్టుగా ఇస్తున్నారు లేదా అనే వాటిపైనే నిన్న ఈరోజు తనిఖీలు చేపట్టడం జరిగిందని అన్నారు. జిల్లా లోరెండు రోజుల పర్యటనలో అక్కడక్కడ చిన్నచిన్న పొరపాట్లు తప్ప అన్ని బాగానే ఉన్నాయని, నంద్యాల జిల్లాలో తనిఖీ చేయగా నాకు సంతృప్తి గా ఉందని హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై, సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు చింతామణి, బట్టు అంకన్న విద్యాశాఖ అధికారులు ఐసిడిఎస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు

## ట్రాక్టర్ ప్రమాదంలో.. ఒకరు మృతి

**- ప్రమాదంతో వెలుగోడు విషాదచాయలు**

**వెలుగోడు, సెప్టెంబరు12,ప్రభాతవార్త**



వెలుగోడు పట్టణంలో శుక్రవారం ఉదయం జరిగిన ట్రాక్టర్ ప్రమాదంలో ఒకరు మృతి చెందగా మరొకరు తీవ్ర గాయాలైన సంఘటన పట్టణంలో చోటు చేసుకుంది. గ్రామస్థులు తెలిపిన వివరాలమేరకు వెలుగోడు గ్రామపం చాయితీ కార్యాలయంలో పిట్టర్‌గా విధులు నిర్వహిస్తున్న గాదే రామాంజనేయులు తన పొలంలో ఎరువులు వేయడానికి వెళ్తున్న సమయంలో ప్రమాదవశాత్తు ట్రాక్టర్ అదుపు తప్పిన ప్రమాదంలో రామాంజనేయులు భార్య గాదే గురులక్ష్మీదేవి (45) అక్కడిక్కడే మృతి చెందగా మరొకరు ఫైజూన్ త్రీవ గాయాలు కావాడంతో స్థానిక సీహెచ్‌సీ యందు ప్రథమ చికిత్సలు నిర్వహించి మెరుగైన వైద్యం నిమిత్తం నంద్యాల ప్రభుత్వ అసుపత్రికి తరలించారు. గాదే గురులక్ష్మీదేవి మృతిచెందిన విషయం తెలియడంతో గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి. ఎస్సై సురేష్ మృతురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని, పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని అత్మకూరు ప్రభుత్వ అసుపత్రికి తరలించామన్నారు. విషయం తెలుసుకున్న వెలుగోడు మేజర్ గ్రామసర్పంచ్ వేల్పుల జయపాల్ అసుపత్రికి చేరుకొని తన మృతురాలి కుటుంబ సభ్యులను ఓదాల్చి , మీకు అండగా ఉంటామని ధైర్యం నింపారు.

## ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందించండి.

**ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్**
**హోళగుంద సెప్టెంబర్:12 ప్రభాతవార్త:**
అధికారుల విధులు పట్ల సమయపాలన పాటించాలని ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ అన్నారు ఈ సందర్భంగా శుక్రవారం మండల కేంద్రమైన హోళగుంద లోని స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించారు ప్రజా సమస్యల పరిష్కార వేదికపై ప్రజల నుండి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ హోళగుంద మండల స్థాయి ఏర్పాటు చేసిన గ్రీవెన్స్ లో వచ్చిన ప్రజల నుండి వచ్చిన అర్జీలను స్వీకరించారు. .మండలంలోని ఆయా శాఖల అధికారులకు సంబంధించిన సమస్యలను తెలియజేస్తూ గడువు లోపు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాల న్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ బియాండ్ ఎస్ ఎల్ ఏ లోకి వెళ్లకుండా చూడాలన్నారు. మెత్తం 35 అర్జీలు



వచ్చాయని తెలిపారు. హోళగుంద మండలం పనిచేస్తున్న ఉద్యోగస్తులు, అధికారులు సమయపాలన పాటించడం లేదని తరచుగా వార్త పత్రికలలో వస్తున్నాయి.వీటిపై అధికారులు పద్ధతి మార్చు కోవాలని లేకపోతే శాఖ పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందించాలని సూచించారు. మరి కొద్ది రోజుల్లో బన్ని ఉత్సవాలు సంబంధించిన ప్రక్రియ మొదలవుతుందని, అధికారులు అప్రమత్తంగా ఉండాలని, హెచ్చరించారు.జిల్లాలో ఆస్పిరేషనల్ బ్లాక్ మూడు మండలాలు ఎన్నిక కాగా రెండు పత్తికొండ డివిజన్ మరియు ఆదోని డివిజన్లో హోళగుంద ఏర్పాటు అయిన విషయం తెలిసిందే మొదటి ఫేస్ లో రెండు మండల కంటే తక్కువ స్థాయిలో ప్రతిభ కనబరిచారని రెండవ విడతలో అటువంటి సమస్యలు రాకుండా ఇచ్చిన సూచీకలలో వందశాతం ప్రతిభ కనబరచాలని సంబంధిత అధికారులకు సబ్ కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డిఎల్పిఒ తిమ్మక్క, ఆర్ అండ్ బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పద్మనాభ రెడ్డి, డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్ వేణు సూర్య, ఇరిగేషన్ డిప్యూటీ ఇంజనీర్ షఫీఉల్లా, డిప్యూటీ డిఎంహెచ్వో సత్యవతి, డిప్యూటీ డీఈవో వెంకట రమణ రెడ్డి, తహశీల్దార్ నిజాముద్దీన్, ఎంపీడీవో విజయ లలిత సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సు ఢీకొని యువకుడు మృతి

**హుళగుంద, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త :**



ఏపీఎస్ఆర్టీసీ బస్సు ఢీకొని యువకుడు మృతి చెందిన సంఘటన హోళగుంద పరిసర ప్రాంతం లో చోటుచేసుకుంది. మండల పరిధిలోని పెద్దహ్యాట గ్రామానికి చెందిన బోయ రంగస్వామి, మంగమ్మ దంపతుల ఏకైక కుమారుడు రంజిత్ 18(సం) సులువాయి గ్రామానికి చెందిన చిన్న దేవన్నకు సంబంధించిన ద్విచక్ర వాహనంపై కలిసి వస్తుండగా హుళగుంద శివారు నందు ఏపీ 21 జెడ్ 0341 నంబరు గల ఆర్టీసీ బస్సు ఢీకొని యువకుడు రంజిత్ తీవ్ర గాయాలు కావడంతో వెంటనే కుటుంబ సభ్యులు ప్రాథమిక వైద్య కేంద్రాన్ని చేర్పించగా అక్కడి వైద్యులు యువకునికి తీవ్రగాయాలు కావడంతో ఆదోని ఆసుపత్రికి తరలించాలని కుటుంబ సభ్యులకు తెలియజేయడం తో ప్రాణాపాయ పరిస్థితిలో ఉన్న యువకుని కుటుంబ సభ్యులు ప్రైవేట్ వాహనంలో ఆదోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా ఆసుపత్రి చేరేలోపు యువకుడు మృతి చెందడం జరిగిందనీ వైద్యులు తెలిపారు ఈ విషయంపై మృతుడి తండ్రి రంగస్వామి ఫిర్యాదు మేరకు ఎస్సై దిలీప్ కుమార్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. ఆర్టీసీ డ్రైవర్ హనుమంతును, ఆర్టీసీ బస్సును స్థానిక పోలీస్ స్టేషన్ నందు ఉంచారు.ఏకైక కుమారుడు మృతి చెందడంతో తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు,నా బిడ్డ నిండు ప్రాణం బలయిందని రోధిస్తున్న తీరు చుట్టుపక్కన ప్రజలకు కంటతడి పెట్టించింది. అయితే ప్రభుత్వము ప్రమాదవశాత్తు మరణించిన యువకుని కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామ ప్రజలు కోరారు

## 8 ఏళ్ల బాలుడిని హత్య చేసిన నిందితుడిని అప్పగించాలి

**దేవనకొండ, సెప్టెంబరు12, ప్రభాతవార్త;** భార్యను విచక్షణారహితంగా కొట్టి, 8 నెలల బాలుడిని కనికరం లేకుండా నీటి డ్రమ్ములో ముంచి హత్య చేసిన నిందితుడు చాకలి నరేష్‌ను అప్పగించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం దేవనకొండ బస్టాండు వద్ద ప్రధాన రహదారిపై బాధితా కుటుంబ సభ్యులు, స్థానికులు బైఠాయించి ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఈ ఆందోళన కార్యక్రమానికి ముందు నిందితుని ఇంటిని ముట్టడించారు. పత్తికొండ-దేవనకొండ రహదారిపై 5 గంటలసేపు బైఠాయించడంతో వాహనాలు ఎక్కడికక్కడే నిలిచిపోయి రాకోకలు స్తంభించిపోయాయి. ఆందోళన విరమింపజేయడానికి స్థానిక సీఐ వంశీనాథ్, పత్తికొండ సీఐలు జయన్న, పులిశేఖర్, పోలీసు సిబ్బంది ఆందోళనకారులతో మాట్లాడినప్పటికీ విరమించలేదు. ఆందోళనకారులకు పోలీసుల మధ్య కాసేపు తోపులాట జరిగింది. సీఐ, పోలీసులు డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. ఆందోళన విరమింప చేయకపోవడంతో స్థానిక సీఐ ఆందోళన సమాచారాన్ని పత్తికొండ డీఎస్పీ వెంకటరామయ్యకు తెలిపారు. వెంటనే డీఎస్పీ అక్కడికి చేరుకుని ఆందోళన చేస్తున్న వారితో మాట్లాడారు. చట్టపరమైన చర్యలు తీసుకుని న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. ఈ ఆందోళన కార్యక్రమానికి సీపీఎం, సీఈఐ, జనసేన, టీడీపీ నాయకులు కూడా మద్దతు తెలిపారు.

## కిసాన్ కాంగ్రెస్ జిల్లా చైర్మన్ గా ఏ సూర్య ప్రకాశ్ రెడ్డి.

**కర్నూలు కార్పొరేషన్. సెప్టెంబర్ 12. ప్రభాతవార్త**
కర్నూలు జిల్లా కిసాన్ కాంగ్రెస్ చైర్మన్ గా ఎ సూర్య ప్రకాష్ రెడ్డి నియమితులయ్యారు. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు కామన ప్రభాకర్ రావు గారు విజయవాడలో జరిగిన రాష్ట్రస్థాయి కిసాన్ కాంగ్రెస్ సమావేశంలో నియామక పత్రం అందజేశారు. అనంతరం సూర్య ప్రకాష్ రెడ్డి గారు మాట్లాడుతూ నా మీద నమ్మకంతో కిసాన్ కాంగ్రెస్ చైర్మన్ గా నియమించిన జాతీయ కాంగ్రెస్ యువ నాయకులు రాహుల్ గాంధీ , ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే , ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డికి, జాతీయ కిసాన్ కాంగ్రెస్ చైర్మన్ సుఖ పాల్ సింగ్ ఖైరా గారికి, ఏఐసీసీ కిసాన్ కాంగ్రెస్ ఏపీ ఇన్చార్జి నీలం రమేష్ , రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ చైర్మన్ కామన ప్రభాకర్ రావు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని కర్నూలు జిల్లాలో కిసాన్ కాంగ్రెస్ ను బలోపేతం చేసి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై కూటమి ప్రభుత్వంతో పోరాడతామని సూర్యప్రకాశ్ రెడ్డి గారు తెలియజేశారు. విజయవాడలో జరిగిన కార్యక్రమంలో మాజీ కేంద్ర మంత్రివర్యులు కనుమూరి బాపిరాజు గారు, రాష్ట్ర కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మస్తాన్ వలి గారు, కర్నూలు మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ కే రాఘవేంద్ర రెడ్డి గారు పాల్గొన్నారు.

